


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 97 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 17 డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-

## బీజేపీ మార్క్ రాజకీయంషురూ !




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ తన మార్క్ రాజకీయం మొదలు పెట్టింది. జమిలి దిశగా కేంద్రంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లోనూ ఈ సారి తమ బలం చాటుకోవటం మోదీ – షా ద్వయానికి ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. ప్రతీ అడుగు వ్యూహాత్మకంగా వేస్తున్నారు. అందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లోనూ కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా తాజా కసరత్తు జరుగుతోంది. కీలక

మిగతా 2

## పాలస్తీనాకు ప్రియాంక సంఘీభావం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ తన మార్క్ రాజకీయం మొదలు పెట్టింది. జమిలి దిశగా కేంద్రంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లోనూ ఈ సారి తమ బలం చాటుకోవటం మోదీ – షా ద్వయానికి ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. ప్రతీ అడుగు వ్యూహాత్మకంగా వేస్తున్నారు. అందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లోనూ కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా తాజా కసరత్తు జరుగుతోంది. కీలక

మిగతా 2

## జకీర్ హుస్సేన్ కన్నుమూత



**వాషింగ్టన్ :**

తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ తన మార్క్ రాజకీయం మొదలు పెట్టింది. జమిలి దిశగా కేంద్రంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లోనూ ఈ సారి తమ బలం చాటుకోవటం మోదీ – షా ద్వయానికి ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. ప్రతీ అడుగు వ్యూహాత్మకంగా వేస్తున్నారు. అందులో

మిగతా 2



### పోలవరం, అమరావతి రాష్ట్రానికి

# రెండు కళ్ళు

- పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్ర ప్రజల జీవనాడి
- 2025, ఏప్రిల్ నాటికి 16, 400 ఎకరాల భూసేకరణ పూర్తి చేయాలనీ లక్ష్యం
- 2026, అక్టోబర్ నాటికి పోలవరం పూర్తి !
- ముఖ్యమంత్రి చంద్రబాబు

**ఏలూరు/ పోలవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**

పోలవరం ప్రాజెక్ట్‌ను ఎట్టిపరిస్థితులలోనూ 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళుతు[illegible] ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులపై అధికారులతో సమీక్షించిన [illegible] పాత్రికేయుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల జీవనాడి అన్నారు. ఈ ప్రాజెక్ట్ ను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ తో చర్చించామని, ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు దశల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. డయాఫ్రమ్ వాల్, ఈ సి ఆర్ ఎఫ్ నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టవచ్చని నిపుణులు సూచించారన్నారు.. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ పనులు స్థానంలో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులను జనవరి, 2వ

మిగతా 2



### తెర వెనుక

## “కాపు” కాస్తారా !

## పవన్‌పై జగన్ అల్లు అస్త్రం

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అల్లు అర్జున్ వ్యవహారం ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారింది. అల్లు అర్జున్ కు వైసీపీ మద్దతుగా నిలిచింది. పుష్ప –2 విడుదలకు ముందు నుంచి సినిమాకు

మిగతా 2

## ఇసుక ర్యాంపును వెంటనే పునరుద్ధరించాలి



3

### జిల్లా సమగ్ర అభివృద్ధికి

# అద్భుత ప్రణాళికలు

### మంత్రి సుభాష్, కలెక్టర్ మహేష్ కుమార్‌లతో డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎమ్మెల్యేల భేటీ



**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సమగ్ర అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

మిగతా 2

# ప్రేమ తత్వమే క్రీస్తు తత్వం

### ప్రతి ఒక్కరూ ప్రేమ, దయాగుణం కలిగి జీవించాలి
### క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర మంత్రి సుభాష్

**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :**

సమస్త మానవాళి రక్షణ కోసం యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని, ఆయన కలిగిన ప్రేమ, కరుణ,శాంతి, దయాగుణం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలనిరాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి

మిగతా 2



### కేటీఆర్ అరెస్ట్‌కు

# రంగం సిద్ధం !



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం నమోదు కాబోతుందా అంటే అవుననే అంటున్నాయి రాజకీయ వర్గాలు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అరెస్ట్‌కు రంగం సిద్ధమవుతున్నట్టు కనిపిస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కేటీఆర్ అధ్యక్షతన ఫార్ములా ఈ–కార్ రేసు నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో కేటీఆర్ భారీ అవినీతికి పాల్పడినట్టు కాంగ్రెస్ నేతలు మొదటి నుంచి ఆరోపిస్తున్నారు. అయితే ఈక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఫార్ములా ఈ–కార్ రేసులో భారీ అవినీతికి పాల్పడినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ధారణకు వచ్చింది. దీనిలో భాగంగానే కేటీఆర్‌ను విచారించేందుకు అనుమతి కోరుతూ గవర్నర్‌కు ఫైల్ పంపింది కాంగ్రెస్ ప్రభుత్వం. తాజాగా కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చేందుకు గవర్నర్

మిగతా 2

### బలమైన పునాదులతోనే

# మంచి ఫలితాలు



**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :**

ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు, భాష, గణితంలో పునాది బలంగా ఉంటేనే అద్భుతనమైన ఫలితాలు సాధించగలరని ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్ సెంటర్ కోఆర్డినేటర్, కోనసీమ జిల్లా సమగ్ర శిక్షా ఏఎంవో పి.రాంబాబు పేర్కొన్నారు. మండలంలోని

మిగతా 2

# వైసీపీకి జోగి రమేష్ గుడ్ బై

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీకి వరుస షాకుల మీద షాకులు తగులుతున్నాయి. గత ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన దగ్గర నుంచి ఆ పార్టీ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుంది. వైసీపీని వరుస కష్టాలు వెంటాడుతున్నాయి. కొందరు వైసీపీ నేతలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తుండగా, మరి కొందరు నేతలు వైసీపీలో ఉంటే రాజకీయ భవిష్యత్తు ఉండదని భావించి ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేస్తున్నారు. కిలారు రోశయ్య, మద్దాలి గిరి, సిద్దా రాఘవరావు, మాజీ మంత్రి ఆళ్ల నాని , బాలినేని, సామినేని ఉదయభాను, అలీ, పోసాని

మిగతా 2



# ఎడిటర్ వాయిస్

## రక్షణ కవచం

'వేగం కన్నా ప్రాణం మిన్న', 'అతి వేగం ప్రాణానికే ప్రమాదం%' వంటి సూక్తులు నిత్యం వింటుంటాం. బైక్ నడపడంలో తాము నేర్పరులమని, శిరస్త్రాణం అవసరం లేదని, ఇది శిరోభారం మాత్రమేనని భావిస్తుంటాం. శిరస్త్రాణం (హెల్మెట్) ఒక రక్షణాస్త్రం% ద్విచక్ర వాహనదారుల తలకు భద్రత కల్పించే రక్షణ కవచం. శిరస్త్రాణంతో ప్రాణం పదిలం. 'సోదరా%నెత్తిన పెట్టుకో హెల్మెట్/ అది నీ తల చుట్టూ గట్టి సాకెట్/ హెల్మెట్ వుంటే నీ లైఫ్ నాటౌట్/ హెల్మెట్ లేకుంటే నీ లైఫ్ రనౌట్' అంటాడో కవి. ఎండావానలకు, మంచు, చలి, దుమ్మూధూళికి కూడా రక్షణగా నిలుస్తుంది. యువత బైక్ ఎక్కితే చాలు%మితిమీరిన వేగం, మద్యం మత్తులో నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం పరిపాటిగా మారింది. ఇటీవల యువత సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్, ఓవర్‌టేక్ చేయడం, నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ నిండుప్రాణాలు బలిపెట్టుకుంటున్నారు. కుటుంబాలకు, ఆత్మీయులకు దుఃఖాన్ని మిగుల్చుతున్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న సంఘటనలు ఇటీవల ఎక్కువయ్యాయి. 'శరీరానికి శిరస్సు ప్రధానం, ఇంద్రియాలలో నేత్రం ప్రధానం, షడ్రుచులలో ఉప్పు ప్రధానం, నదులకు నీరు ప్రధానం' అని సుభాషిత రత్నావళి చెబుతుంది. కానీ, శిరస్సుకు శిరస్త్రాణం ప్రధానం అని జీవితం చెబుతుంది. ఉరుకుల పరుగుల జీవితంలో వేగానికున్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. హెల్మెట్ లేకపోతే ఏమౌతుందిలే అన్న చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది యువకులు ప్రాణాలను కోల్పోతున్నారు. దేశంలో ఏడాదికి సగటున 1.78లక్షల మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, అందులో 60మంది 18నుంచి 34 ఏళ్లలోపు వారేనని సాక్షాత్తూ కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల లోక్‌సభలో వెల్లడించారు. దేశంలో ప్రతి గంటకూ దాదాపు 53 ప్రమాదాలు, 19 మరణాలు జరుగుతున్నాయి. దీనిలో 45శాతం ద్విచక్ర వాహన ప్రమాదాలలేనని కేంద్రమంత్రి తెలిపారు. దేశంలో ప్రస్తుతం యువ జనాభా ఎక్కువగా వుంది. అయితే, ప్రస్తుతం 15 ఏళ్ల లోపు వున్న బాల శాతం 2036 నాటికి గణనీయంగా తగ్గనుందని 'భారతదేశంలో మహిళలు-పురుషులు 2023' నివేదిక వెల్లడిస్తోంది. దీనికంటే ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే% ద్విచక్ర వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారిలో ఎక్కువమంది యువతే కావడం. రాష్ట్రంలో 99 శాతం మంది హెల్మెట్ ధరించకుండా బైక్‌లు నడుపుతున్నారని, హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని ఎ.పి హైకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. తాజాగా 'హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, గత జూన్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల రాష్ట్రంలో 667 మంది చనిపోయారని' తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హెల్మెట్ వినియోగించేలా చేయడంలో పోలీసులు కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే అంతమంది చనిపోయారని, పోలీసుల అలసత్వం వల్లే ఈ పరిస్థితి నెలకొందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఒక పరిమితి వరకే బండి వేగం మన చేతుల్లో వుంటుంది. ఆ పరిమితి దాటితే ఆ వేగాన్ని కంట్రోల్ చేయడం కష్టం. వేగాన్ని నియంత్రించుకోలేకపోతే అది ప్రమాదానికి దారితీస్తుంది. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకోవాలని 'మోటారు వాహనాల చట్టం



1998లోని 129, 177 సెక్షన్లు చెబుతున్నాయి. దీని ప్రకారం జరిమానా విధించడమే కాదు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం కూడా వుంటుంది. మనం ప్రయాణించే రోడ్డు రేస్ ట్రాక్ కాదు. వాహనం ఎక్కగానే రేసింగ్ మూడ్‌లోకి వెళ్లిపోవడం వల్ల కోరి ప్రమాదాన్ని తెచ్చుకోవడమే అవుతుంది. టైర్లు, బ్రేకులు, బైక్ కండిషన్ పట్ల శ్రద్ధ పెట్టాలి.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## బీజేపీ మార్క్ రాజకీయంషురూ !

నియమాకాలకు సిద్దం అవుతోంది. బీజేపీ టార్గెట్ ఫిక్స్ బీజేపీ నాయకత్వం ఏపీ - తెలంగాణ రాష్ట్రాల్లో గేర్ మార్చుతోంది. ఏపీలో కూటమిగా.. బీజేపీలో ఒంటరిగా రెండు రాష్ట్రాల్లో సాధించిన ఫలితాలతో భవిష్యత్ పైన మరింత అంచనాలు పెరిగాయి. దీంతో, రెండు రాష్ట్రాల్లో కీలకమైన సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకొని కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. తెలంగాణ, ఏపీలో బీజేపీ నూతన అధ్యక్షుల నియామకం మొదలు కొత్త లక్ష్యాల వరకు బీజేపీ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. వచ్చే సంక్రాంతి నాటికి రెండు తెలుగు రాష్ట్రాల్లో కొత్త అధ్యక్షులను నియమించనుంది. రెండు రాష్ట్రాల్లోనూ కొత్త అధ్యక్షుల ఎంపిక పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ పై గురి తెలంగాణలో బీజేపీ బీసీ సమీకరణం పైన ఎక్కువగా ఆశలు పెట్టుకుంది. కొత్తగా బీసీ నేతకే పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇవ్వటం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఎంపీగా కొనసాగుతున్న ఎంపీ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో ఉన్న బీజేపీ అసెంబ్లీ - పార్లమెంట్ ఎన్నికల సమయంలో అమలు చేసిన సమీకరణాలు కొంత మేర కలిసి వచ్చాయి. రాష్ట్ర పార్టీలో నెలకున్న అంతర్గత విభేదాలను పరిష్కరించి..నేతలను సమన్వయం చేసుకుంటూ.. కాంగ్రెస్ - బీఆర్ఎస్ ను సమర్ధవంతంగా ఎదుర్కొనే నేత వైపు బీజేపీ మొగ్గు చూపుతోంది. ఇందు కోసం ఇద్దరు బీసీ నేతలు, ఒక ఓసీ నేత పేరు తుది పరిశీలనలో ఉన్నాయి. ఏపీలో కొత్త వ్యూహం ఏపీలో ప్రస్తుతం టీడీపీ, జనసేనతో కలిసి ప్రభుత్వంలో బీజేపీ భాగస్వామిగా ఉంది. కానీ, సొంతం గా పార్టీ బలం పెంచుకోవాలని.. వచ్చే ఎన్నికల నాటికి ఎదగాలనేది బీజేపీ నేతల లక్ష్యం. ఇందు కోసం రాష్ట్రంలో సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకుంటూ రాష్ట్ర పార్టీ కొత్త అధ్యక్షుడిగా ఎవరి ని ఎంపిక చేస్తోంది. ఒక రెడ్డి, మరో బీసీ నేత పేరు ప్రముఖంగా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం పొత్తు ఉన్నా..భవిష్యత్ రాజకీయాల పైన ఫోకస్ పెట్టిన బీజేపీ వ్యూహాత్మకంగా వ్యవహరి స్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆరెస్సెస్ బీజేపీకీలక భూమిక పోషించేలా కార్యచరణ సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది. దీంతో, రెండు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులుగా ఉన్న చంద్రబాబు రేవంత్ బీజేపీ వ్యూహాలను గమనిస్తూ అలర్ట్ అవుతున్నారు. క్లెస్ అవుతుందనేది రానున్న రోజుల్లో చోటు చేసుకునే పరిణామాలతో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

## పాలస్తీనాకు ప్రియాంక సంఘీభావం

నియమాకాలకు సిద్దం అవుతోంది. బీజేపీ టార్గెట్ ఫిక్స్ బీజేపీ నాయకత్వం ఏపీ - తెలంగాణ రాష్ట్రాల్లో గేర్ మార్చుతోంది. ఏపీలో కూటమిగా.. బీజేపీలో ఒంటరిగా రెండు రాష్ట్రాల్లో సాధించిన ఫలితాలతో భవిష్యత్ పైన మరింత అంచనాలు పెరిగాయి. దీంతో, రెండు రాష్ట్రాల్లో కీలకమైన సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకొని కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. తెలంగాణ, ఏపీలో బీజేపీ నూతన అధ్యక్షుల నియామకం మొదలు కొత్త లక్ష్యాల వరకు బీజేపీ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. వచ్చే సంక్రాంతి నాటికి రెండు తెలుగు కార్యాలయం అధికారులు ఆమెను పిలిపించారు. ఈ ఏడాది జూన్‌లో ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహును, గాజాలో ఇజ్రాయెల్ ప్రభుత్వం చేస్తున్న జాతిహత్య చర్యలకు దిగుతున్న అనాగరికులుగా ప్రియాంక గాంధీ అభివర్ణించారు. అమెరికా కాంగ్రెస్ లో నెతన్యాహు ప్రసంగం తర్వాత ప్రియాంక గాంధీ దీనిపై ఇలా స్పందించారు. పౌరులు, తల్లులు, తండ్రులు, వైద్యులు, నర్సులు, సహాయ కార్యకర్తలు, జర్నలిస్టులు, ఉపాధ్యాయులు, రచయితలు, కవులు, సీనియర్ సిటిజన్‌లు, వేలాది మంది అమాయక బాలలు రోజురోజుకూ అంతరించిపోతున్న వారి కోసం ఇకపై మాట్లాడితే సరిపోదని ప్రియాంక ఎక్స్ లో ఓ పోస్టులో అన్నారు.

## జకీర్ హుస్సేన్ కన్నుమూత

భాగంగా తెలుగు రాష్ట్రాల్లోనూ కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా తాజా కసరత్తు జరుగుతోంది. కీలక నియమాకాలకు సిద్దం అవుతోంది. బీజేపీ టార్గెట్ ఫిక్స్ బీజేపీ నాయకత్వం ఏపీ - తెలంగాణ రాష్ట్రాల్లో గేర్ మార్చుతోంది. ఏపీలో కూటమిగా.. బీజేపీలో ఒంటరిగా రెండు రాష్ట్రాల్లో సాధించిన ఫలితాలతో భవిష్యత్ పైన మరింత అంచనాలు పెరిగాయి. దీంతో, రెండు రాష్ట్రాల్లో కీలకమైన సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకొని కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. తెలంగాణ, ఏపీలో బీజేపీ నూతన అధ్యక్షుల నియామకం మొదలు కొత్త లక్ష్యాల వరకు బీజేపీ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. వచ్చే సంక్రాంతి నాటికి రెండు తెలుగు ఆయన తన మొదటి సంగీత కచేరీని అమెరికాలో ప్రదర్శించారు. జకీర్ హుస్సేన్.. తొలి ఆల్బమ్, 'లివింగ్ ఇన్ ది మెటీరియల్ వరల్డ్,' 1973లో విడుదలైంది. జకీర్ హుస్సేన్ ప్రత్యేక ప్రతిభకు పేరుగాంచిన తవా, థాలీ వంటి వంటగది పాత్రలకు కూడా ఏదైనా చదునైన ఉపరితలాన్ని ఉపయోగించి లయల(సంగీతాన్ని)ను సృష్టిస్తారు. జాకీర్ హుస్సేన్ అల్లరక ఖురేషి 9 మార్చి 1951న భారతదేశంలోని ముంబైలో జన్మించారు . ఆయన మహిమ్‌లోని సెయింట్ మైఖేల్స్ ఉన్నత పాఠశాలలో చదివారు. ముంబైలోని సెయింట్ జేవియర్స్ కళాశాల నుంచి పట్టభద్రుడయ్యారు. హుస్సేన్.. జార్జ్ హారిసన్ 1973 ఆల్బమ్ లివింగ్ ఇన్ ది మెటీరియల్ వరల్డ్, జాన్ హ్యాండీ 1973 ఆల్బమ్ హార్డ్ వర్క్‌లో భాగస్వామిగా ఉన్నారు. ఆయన వాన్ మోరిసన్ 1979 ఆల్బమ్ ఇన్‌టు ది మ్యూజిక్ అండ్ ఎర్త్, విండ్ అండ్ ఫైర్ 1983 ఆల్బమ్ పవర్‌లైట్‌లో కూడా ప్రదర్శన ఇచ్చారు.

## రెండు కళ్ళు

తేదీన చేపట్టనున్నామని, అందుకు అవసరమైన యంత్ర సామాగ్రిని ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు 2026, మార్చ్ నెల నాటికి పూర్తిచేస్తామని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారని, కానీ 2025, డిసెంబర్ నాటికి పూర్తిచేయవలసిందిగా కోరుతూ లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. ఈసి ఆర్ ఎఫ్ గ్యాప్ 1 పనులు ఫిబ్రవరి, 2026 నాటికి, గ్యాప్ 2 పనులు 2027 డిసెంబర్ లోగా పూర్తి చేస్తామన్నారు గాని, ముందుగానే పూర్తి చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను కోరుతూ లక్ష్యాలను నిర్దేశించామన్నారు. ప్రాజెక్ట్ సివిల్ పనులను 2026 మే, , జూన్ నాటికి పూర్తి చేస్తే ఒక సీజన్ ను కోల్పోకుండా ఉంటామని, 2026 నుండి ప్రాజెక్ట్ లో నీటి నిల్వ ఉండేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను కోరామన్నారు. ప్రాజెక్ట్ కుడికాల్వ, ఎడమ కాల్వ కనెక్టివిటీ పనులు 2026, జూన్ లోగా పూర్తి చేయాలనీ, స్పిల్ ఛానల్ పనులు 2026, జూన్ నాటికి పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులను అవసరమైన అనుమతులను త్వరితగతిన తీసుకువచ్చేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. 2014 నుండి 2019 తమ ప్రభుత్వ కాలంలో 72 శాతం పనులు పూర్తి చేశామని, గత ప్రభుత్వం కేవలం 3. 84 శాతం మాత్రమే పనులు పూర్తి చేసిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ప్రాజెక్ట్ నిర్మాణ ఖర్చులో 2400 కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి తెలియజేసి, మొదటి దశలో 41 . 15 లెవెల్ నిర్మాణానికి మొదటి దశలో 12 వేల 157 కోట్ల రూపాయలు సాధించామన్నారు. వాటిలో 2345 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన 7 లక్షల ఇరవై ఏడు వేల ఎకరాలు కొత్త ఆయకట్టు తో పాటు, మరో 23 లక్షల ఎకరాలకు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 28 లక్షల మందికి త్రాగునీరు, 960 మెగా వాట్ల విద్యుత్ తో పాటు, విశాఖపట్నం పారిశ్రామిక అవసరాలకు, ప్రజలకు త్రాగునీటికీ 23 టీఎంసి ల నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. , అందించవచ్చన్నారు. నదులు అనుసంధానంలో భాగంగా ఇప్పటికే కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని అందించామన్నారు. అదేవిధంగా కృష్ణా నది నుంచి నాగార్జునసాగర్ కుడి మెయిన్ కెనాలకు, గొల్లపల్లి రిజర్వాయర్ వల్ల బనగచర్ల కు నీటిని అందించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉత్తరాంధ్ర సంబంధించి వంశధార ప్రాజెక్టుకు అవసరమైన అన్ని కార్యాచరణ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నామన్నారు. పోలవరం.. వంశధార ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కరువు రహిత జిల్లాలుగా రూపొందుతాయన్నారు. 2014 -19 ప్రాజెక్టు అభివృద్ధి కొరకు పగలు, రాత్రి తేడా లేకుండా పనిచేశానని, ప్రాజెక్ట్ ను క్షేత్రస్థాయిలో 28 సార్లు పరిశీలించి, 82 సార్లు వర్చువల్ గా సమీక్షించనున్నారు. అప్పర్, లోయర్ డాం గ్యాప్ 1, , గ్యాప్ 2, లోకి గోదావరి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి 200 మీటర్లు దెబ్బతిన్నదన్నారు. దీనివల్ల 2400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందన్నారు. అప్పట్లో రు. 440 కోట్లతో పూర్తి చేస్తే , ప్రస్తుతం 990 కోట్లు ఖర్చుగా పరిస్థితికి చేరుతుందన్నారు. సాండ్ ఫిల్లింగ్ కి రు.350 కోట్లు అవుతుందన్నారు. దీని వలన 2400 కోట్లుఅదనంగా అవుతుందన్నారు. గతంలో రు.8242 కోట్ల నిధుల వస్తే.. రు.2342 కోట్ల రూపాయల నిధులను మళ్లించారన్నారు. ఇప్పటి వరకు ప్రాజెక్టు నిర్మాణ పనులు 76.79 శాతం పూర్తయ్యాయన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం పై నిపుణులతో 2 రోజులు వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణం కొద్దిగా పూర్తి కావలసి ఉందని, తరవాత వచ్చిన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ ను మార్చివేయడంతో సకాలంలో పనులు పూర్తి కాకపోవడంతో, 2020లో వచ్చిన అతి పెద్ద వరదల కారణంగా డయాఫ్రమ్ వాల్ పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. ఇది గత ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదమన్నారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, శాసనసభ్యులు చిర్రీ బాలరాజు, డాక్టర్ కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, కొలికపూడి శ్రీనివాసరావు, పితాని సత్యనారాయణ, బడేటి రాధాక్రిష్ణయ్య (చంటి), బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు ప్రభృతులు పాల్గొన్నారు.

## తెర వెనుక "కాపు" కాస్తారా !

మద్దతుగా వైసీపీ కేడర్ ముందుకొచ్చింది. విడుదల సమ యంలోనూ పుష్ప బ్యానర్ల పై జగన్ ఫొటోలు కనిపించాయి. సినిమా హీరోల విషయంలో ఏనాడు స్పందించని జగన్ ఇప్పుడు అల్లు అర్జున్ అరెస్ట్ సరి కాదంటూ ట్వీట్ చేసారు. జగన్ ఈ స్పందన వెనుక భారీ వ్యూహం కనిపిస్తోంది. మరి..జగన్ అనుకున్నట్లుగా ఫలితం కనిపిస్తుందా... వైసీపీ మద్దతుతో అల్లు అర్జున్ మెగా ఫ్యామిలీ హీరో. కానీ, ఎన్నికల వేళ వైసీపీ నేత..తన స్నేహితుడు అయిన శిల్పా రవిచంద్రారెడ్డి ఇంటికి అల్లు అర్జున్ రావటంతో ఒక్క సారిగా బన్నీ అంశం కొత్త టర్న్ తీసుకుంది. పవన్ కల్యాణ్ జనసేన కూటమిలో భాగస్వామిగా ఉంది. నంద్యాల నుంచి టీడీపీ అభ్యర్థి పోటీలో ఉన్నారు. అక్కడ వైసీపీ అభ్యర్థి ఇంటికి వెళ్లటం ద్వారా అల్లు అర్జున్ జనసేన శ్రేణులకు.. పవన్ ఫ్యాన్స్ కు టార్గెట్ అయ్యారు. అదే సమయం నుంచి వైసీపీ కేడర్ అల్లు అర్జున్ కు మద్దతుగా నిలుస్తోంది. పుష్ప -2 విడుదల సమయంలోనూ వైసీపీ కేడర్ అల్లు అర్జున్ కు మద్దతుగా పోస్టింగ్స్ తో హంగామా చేసారు. పుష్ప-2 సక్సెస్ ను తమ సక్సెస్ గా భావించారు. అల్లు అర్జున్ కోసం ఇక, అల్లు అర్జున్ అరెస్ట్ వేళ వైసీపీ ఎంపీ.. ఒక విధంగా చెప్పాలంటే జగన్ లీగల్ టీం కీలకంగా పని చేసింది. న్యాయవాదులుగా వారు అల్లు అర్జున్ కేసులను టేకప్ చేసినా.. జగన్ తో వారికి ఉన్న సంబంధాలు ప్రధాన చర్చగా మారాయి. అల్లు అర్జున్ కు బెయిల్ రావటంలో కీలకంగా వ్యవహరించిన నిరంజన్ రెడ్డి వైసీపీ ఎంపీ కావటం మరో కారణం. ఇక.. అల్లు అర్జున్ అరెస్ట్ ను జగన్ తప్పు బట్టారు. అల్లు అర్జున్ - పవన్ మధ్య గ్యాప్ ఉందనే ప్రచారం తో అల్లు అర్జున్ కు మద్దతుగా నిలవటంతో జగన్ కొత్త వ్యూహానికి తెర తీసారు. అయితే, అల్లు అర్జున్ కోసం మెగా బ్రదర్స్ రావటం.. ఆ తరువాత చిరంజీవి, నాగబాబు ఇళ్లకు అల్లు అర్జున్ వెళ్లటంతో ఈ గ్యాప్ ఒక ఉండదనే అంచనాలు ఉన్నాయి. సినీ ఇండస్ట్రీలో అల్లు అర్జున్ కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. పవన్ కు ఏపీలో ఫ్యాన్ ఫాలోయింగ్ రాజకీయంగానూ జనసేనకు బలంగా మారింది. ఇక.. ఏపీలో రాజకీయం - సినిమా రెండు సామాజిక కోణంలోనూ కీలకంగా మారుతున్నాయి. గత ఎన్నికల్లో మెజార్టీ కాపు వర్గం పవన్ కు మద్దతుగా నిలిచింది. ఇప్పుడు అల్లు అర్జున్ అరెస్ట్.. పవన్ స్పందించకపోవటంతో కాపు వర్గం లోని కొందరు అసంతృప్తితో ఉన్నట్లు విశ్లేషణలు ఉన్నాయి. దీంతో, కాపు వర్గం.. బన్నీ ఫ్యాన్స్ లక్ష్యంగా వైసీపీ అల్లు అర్జున్ విషయంలో కొత్త ఎత్తుగడలు అమలు చేసింది.

## అద్భుత ప్రణాళికలు

జిల్లాకు చెందిన ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. సోమవారం అమలాపురంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి, ఎమ్మెల్యేలు పలు అంశాలుపై సుదీర్ఘ చర్చలు జరిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు, అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు, కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు,రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ లు సమావేశమై తమ నియోజకవర్గాల్లో, అలాగే జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు మాసాలు కావస్తున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి ఆయా జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల అమరావతిలో రెండు రోజులపాటు నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో కలెక్టర్లతో పాటు మంత్రులకు కుడా దిశ నిర్దేశం చేశారు. అదే స్ఫూర్తితో మంత్రి సుభాష్ తో జిల్లాకు చెందిన శాసనసభ్యులు అందరూ ఒకే చోట సమావేశమై అభివృద్ధి పనుల పై శాఖల వారీగా సమీక్షించుకోవడం జిల్లా ప్రగతి,పురోభివృద్ధికి బాటలు పడనున్నాయి. ముఖ్యంగా జిల్లాలో తాగునీటి సమస్య, గుంతల రోడ్ల నిర్మాణం, విద్యా, వైద్యం, నిరుద్యోగ నిర్మూలన కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వం అమలు చేస్తున్నసంక్షేమ పథకాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తో కలిసి సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047 లక్ష్యంగా తగు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన మంత్రి సుభాష్, శాసనసభ్యులు అందరూ ఐక్యతా నినాదంతో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం చేసిన చర్చలు, సఫలీకృతమై మంచి ఫలితాలు వస్తాయనడంలో సందేహం లేదు. గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ అమరావతిలో ఉండటం వల్ల ఈ సమావేశానికి అందుబాటులో లేరు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు అందరూ సమావేశమై చర్చించడం జిల్లా ప్రగతికి నాంది పడుతుందని కూటమి నాయకులు, ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రేమ తత్వమే క్రీస్తు తత్వం

సుభాష్ అన్నారు. రామ చంద్రాపురం నియోజవర్గంలోని పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ కాజులూరు మండలంలోని ఉప్పుమిల్లి చర్చిలో సోమవారం జరిగింది. ఈ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి సుభాష్ పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ క్రిస్మస్ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పెద్ద పండుగ అని, క్రీస్తు జన్మించిన ఈ శుభదినం మీ అందరి జీవితాల్లో వెలుగులు, ఆనందం నిండాలని ఆకాంక్షించారు. యేసుక్రీస్తు పుట్టిన నాటి నుంచి మన కాల గమనాన్ని లెక్కిస్తున్నారని, అందుకే క్రీస్తు పూర్వం..క్రీస్తు శకంగా పిలుస్తారని ఇది క్రీస్తు పుట్టుకకు నిదర్శనంగా మంత్రి సుభాష్ పేర్కొన్నారు. సాటివారి పట్ల క్షమాగుణం, తగ్గింపు జీవితం, దయ, కరుణ చూపిస్తూ క్రీస్తు మార్గంలో నడవాలని సూచించారు. ప్రేమ తత్వమే క్రీస్తు తత్వమని, అయన మార్గం ప్రపంచ మానవాళికి అనుసరణీయ మన్నారు. తాను చిన్నతనంలో క్రైస్తవ స్కూల్లో చదువుకున్నారని, యేసు క్రీస్తు తనకిచ్చిన ఒక వాగ్దానం నా నిజ జీవితంలో నెర వేరిందని మంత్రి గుర్తు చేసుకున్నారు. క్రీస్తు జననం ప్రపంచ మానవాళికి సంతోషకరమైన వార్తగా అభి వర్ణించారు. క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. ఈ క్రిస్మస్ వేడుకలో రాజబాబు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పాస్టర్ కొమ్ము రాజబాబు మంత్రి సుభాష్ చేతుల మీదుగా నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో ఆనందకుమార్, సంతోష్, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

## రంగం సిద్ధం !

జిష్ణుదేవ్ వర్మ న్యాయ నిపుణుల సలహా తీసుకుని అనుమతి ఇచ్చారని తెలుస్తోంది. దీంతో ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు గవర్నర్ ఆమోదం లభించినట్లు అయింది. కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం తెలిపారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన కార్ రేసుకు సంబంధించి ఉల్లంఘనలు జరిగాయని, నిర్వహణ సంస్థకు విదేశీ కరెన్సీ రూపంలో, ఒప్పందానికి ముందే నిధులు చెల్లించారని, ఇది నిబంధనలకు విరుద్ధమని, దీనిపై విచారణ చేయాలని ఎంఏయూడీ.. అక్టోబరులో ఏసీబీకి ఫిర్యాదు చేసింది. తాజాగా గవర్నర్ ఆమోదంతో కొత్త మలుపు తిరిగే పరిస్థితి కనిపిస్తుంది. సిఐడీ విచారణ జరిగితే కేటీఆర్ అరెస్ట్ అవ్వడం ఖాయమన్న ప్రచారం జరుగుతుంది. అయితే తన అరెస్ట్ విషయాన్ని ముందే గ్రహించిన కేటీఆర్, తాను ఏ కేసులకు భయపడేది లేదని.. అవసరమైతే అరెస్ట్ చేసుకున్నా పర్లేదని గతంలోనే ప్రకటించారు.

## మంచి ఫలితాలు

కొండగుంటూరు సత్యసాయి పరిమళ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎఫ్ఎల్ఎన్ 5వ దశ ఆరు రోజుల శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమావేశం ప్రారంభించిన అనంతరం ఏఎంవో రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగు పర్చాలన్నారు. 2030 నాటికి సాధించాల్సిన సస్టైనబుల్ డవలప్‌మెంట్ గోల్స్‌లో భాగంగా ప్రతి విద్యార్థి తప్పనిసరిగా నాణ్యమైన విద్యను సాధించాల్సిన విషయాన్ని నూతన జాతీయ విద్యావిధానం స్పష్టం చేస్తుందన్నారు. ప్రథమ్ సంస్థ స్టేట్ కోఆర్డినేటర్ జగదీష్, డైట్ అబ్జర్వర్ సుజాతారత్నం మాట్లాడుతూ విద్యార్థి దశలో మొదటి ఎనిమిది సంవత్సరాలు విద్యార్థి జీవితంలో ప్రారంభ సంవత్సరాలు అని, ఈ దశ అత్యంత కీలకమైన దశగా పేర్కొన్నారు. ఈ దశలోనే మానసికాభివృద్ధి, అభ్యసన వేగంగా ఉంటాయన్నారు. సమావేశంలో డైట్ లెక్చరర్ గంగాధరరావు, మండల విద్యాశాఖాధికారులు కె.తిరుమలరావు, సీహెచ్.ఆంజనేయులు మాట్లాడారు. ఐదవ బ్యాచ్‌లో కాకినాడ, కోనసీమ తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన 270 మంది ఉపాధ్యాయులు ఆరు రోజులపాటు శిక్షణ పొందనన్నట్లు ట్రైనింగ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రాంబాబు తెలిపారు. సమావేశంలో ప్రథమ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు అనూష, జీవన్, కేఆర్‌పీలు కె.గంగాధరరావు, ఎం.రాంబాబు, వెన్యూ ఆర్గనైజర్ పవన్, 18 మంది డిఆర్పీలు పాల్గొన్నారు.

## వైసీపీకి జోగి రమేష్ గుడ్ బై

కృష్ణమురళి,వాసిరెడ్డి వంటి నేతలు వైసీపీకి రాజీనామా చేశారు. మోపిదేవి వెంకట రమణ, బీద మస్తాన్ రావు , ఆర్ కృష్ణయ్య వంటి రాజ్యసభ సభ్యులు తమ పదవులతో పాటు వైసీపీకి సైతం రాజీనామా చేశారు. మరో ముగ్గురు ఎమ్మెల్సీలు కూడా వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీ గూటికి చేరారు. తాజాగా ఈ లిస్ట్‌లో మాజీ మంత్రి జోగి రమేష్ పేరు వినిపిస్తోంది. కూటమి నేతలతో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొనటం సంచలనంగా మారింది. దీంతో జోగి రమేష్ వైసీపీకి గుడ్ బై చెప్పడం ఖాయమనే ప్రచారం ఊపందుకుంది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో చంద్రబాబు ఇంటిపై దాడి ఘటనలో జోగి రమేష్ పై కేసు నమోదు చేశారు. పోలీసుల విచారణకు హాజరయ్యారు. జోగి కుమారుడిపై కూడా అగ్రిగోల్డ్ భూముల విషయంలో కేసు నమోదైంది. దీంతో, కొంత కాలంగా జోగి రమేష్ పార్టీ వ్యవహారాలకు అంటీ ముట్ట నట్లుగా ఉంటున్నారు. ఆయన కనిపించాయి. సినిమా హీరోల విషయంలో ఏనాడు స్పందించని జగన్ ఇప్పుడు అల్లు అర్జున్ అరెస్ట్ సరి కాదంటూ ట్వీట్ చేసారు. జగన్ ఈ స్పందన వెనుక భారీ వ్యూహం కనిపిస్తోంది. మరి..జగన్ అనుకున్నట్లుగా ఫలితం కనిపిస్తుందా... వైసీపీ మద్దతుతో అల్లు అర్జున్ మెగా ఫ్యామిలీ హీరో. కానీ, ఎన్నికల వేళ వైసీపీ నేత..తన స్నేహితుడు అయిన శిల్పా రవిచంద్రారెడ్డి ఇంటికి అల్లు అర్జున్ రావటంతో ఒక్క సారిగా బన్నీ అంశం కొత్త టర్న్ తీసుకుంది. పవన్ కల్యాణ్ జనసేన కూటమిలో భాగస్వామిగా ఉంది. నంద్యాల నుంచి టీడీపీ అభ్యర్థి పోటీలో ఉన్నారు. అక్కడ వైసీపీ అభ్యర్థి ఇంటికి వెళ్లటం ద్వారా అల్లు అర్జున్ జనసేన శ్రేణులకు.. పవన్ ఫ్యాన్స్ కు టార్గెట్ అయ్యారు. అదే సమయం నుంచి వైసీపీ కేడర్ అల్లు అర్జున్ కు మద్దతుగా నిలుస్తోంది.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ
మంగళవారం/ డిసెంబర్/17/2024
3
www.viswamvoice.com




# ఇసుక ర్యాంపును వెంటనే పునరుద్ధరించాలి

**శ్రీవెంకటేశ్వర స్వామి సాండ్ అండ్ బోట్స్ మెన్ లేబర్ కాంటాక్ట్ సొసైటీ డిమాండ్**

**ఇసుకర్యాంపు తనకి చెందాలని అధికారుల మీద టీడీపి నేతలు ఒత్తిడి**

**ఇసుక ర్యాంప్ తనకు చెందలేదనే అడ్డంకులు సృష్టిస్తున్న టిడిపి నాయకుడు**

**కోటిలింగాలరేవు ఇసుక ర్యాంపు నెంబర్1 నిర్వహణ ఆగిపోవడంతో రోడ్డునపడ్డ 400 కుటుంబాలు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇసుక ర్యాంపు తనకు దక్కలెదనే అక్కస్సుతో టిడిపి నాయకుడు ఇసుక ర్యాంపు నిర్వహణకు ఆటంకాలు సృష్టించిన సంఘటన రాజమహేంద్రవరంలో చోటు చేసుకుంది. కోటిలింగాల పేట ఇసుక ర్యాంపు 1( కే1)ను శ్రీ వెంకటేశ్వర స్వామి సాండ్ అండ్ బోట్స్ మెన్ లేబర్ కాంటాక్ట్ సొసైటీ పేరుతో గత 40 సంవత్సరాలుగా ఇసుక ర్యాంపు నిర్వహిస్తున్నరు.గతంలో కుమారి థియేటర్,వాటర్ వర్క్స్ వద్ద ఉన్న 2 ఇసుక ర్యాంపులను 2017లో అప్పటి నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ విజయరామరాజు కోటిలింగాల రేవు వద్దకు తరలించారు. అప్పటినుంచి కోటిలింగాల రేవు నెంబర్ 1 ఇసుక ర్యాంపును శ్రీ వెంకటేశ్వర స్వామి సాండ్ అండ్ బోట్స్ మెన్స్ సొసైటీ లేబర్ కాంట్రాక్టర్ వర్కర్స్ నిర్వహిస్తున్నారు. అయితే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 6 నెలుగా ఆ ఇసుక ర్యాంపు ఒక టిడిపి నాయకుడు కన్ను పడింది. ఇసుక ర్యాంపు తనకి చెందాలని అధికారుల మీద ఒత్తిడి తెచ్చి ర్యాంపు నిర్వహణకు ఆటంకాలు సృష్టించారు. అన్ని అనుమతులు ఉన్నప్పటికీ కూడా తాము ఇసుక ర్యాంపు నిర్వహించకుండా ప్రభుత్వ అధికారులు అడ్డుకుంటున్నారని ఇసుక ర్యాంప్ సొసైటీ అధ్యక్షులు ఆశ నాగేశ్వరరావు, సెక్రెటరీ కనికి నీడి వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ అమరపల్లి వీరబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక ర్యాంపుకు సంబంధించిన స్థల యజమాని కే. భాస్కరరావు, రామారావు నుంచి నెలకు రూ 15000 చొప్పున అద్దెకు తీసుకొని, సంవత్సరానికి సుమారు రూ 4 లక్షల 50 వేల రూపాయలు చెల్లించామని తెలిపారు. ఇసుక ర్యాంపు కు బాట వేసేందుకు 90 లక్షల వరకు ఖర్చు చేశామని అన్నారు. 2019 వరకు 1 కోటి 80 లక్షల వరకు ప్రభుత్వానికి ఆదాయం చెల్లించామని అన్నారు. తమ ఇసుక ర్యాంపు లో తిరిగే బోట్లకు అన్ని రకాల లైసెన్స్ ఉందని, అలాగే ప్రతి ఏడాది క్రమం తప్పకుండా ఆడిటింగ్ నిర్వహిస్తామని అయినప్పటికీ ఇసుక ర్యాంప్ నిర్వహించకుండా టిడిపి నాయకులు తమకు ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక ర్యాంప్ లో ప్రతిరోజు 31 నావల్లతో కార్మికులు ఇసుకను ఒడ్డుకు చేర వేస్తారనితెలిపారు. అలాగే సుమారు 200 లారీలు ర్యాంపు నుంచి ఇసుకను రవాణా చేస్తాయని తెలిపారు. ఇసుక ర్యాంపు ఆగిపోవడంతో సుమారు 400 కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు తమ వద్ద ఉన్న అన్ని రకాల అనుమతులను పరిశీలించి ఇసుక ర్యాంపు తిరిగి పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కడియాల గణపతి,రేలంగి నరసింహారావు,అన్నం మోహన్, గంటల వెంకన్న,దూలం పరమయ్య, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

రీ ఓపెన్‌కి ఆస్కారం లేకుండా

# సమస్యలని పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం, డిసెంబర్ 16: జిల్లాస్థాయి అధికా రులు క్షేత్రస్థాయి అధి కారులతో సమన్వయం చేసుకొని పటిష్ట పర్యవే క్షణతో అర్జీదారుల సమ స్యలకు నాణ్యమైన పరిష్కార మార్గాలు పూర్తిస్థాయిలో చూపా లని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదే శించారు సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్ర మాన్ని జిల్లా అధికారులతో నిర్వ హించారు. జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ డిఆర్డిఏ పి డి శివశంకర్ ప్రసాద్ డ్వామా పిడి ఎస్ మధుసూదన్ ఐసిడిఎస్ పిడి ఎం ఝా న్సీ రాణి లు అర్జీదారుల నుండి సుమారుగా191 అర్జీలను స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కార మార్గాలు నాణ్య తతో చూపుతూ రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా అప్రమ త్తంగా వ్యవహరించాల న్నారు. అర్జీదారుల ఫిర్యా దుల పట్ల క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించి నిబం ధనల మేరకు తగు పరిష్కార మార్గాలు అర్జీదారుడు సంతృప్తి చే%శీ%దే స్థాయిలో పరిష్కార మార్గాలు చూ పాలని ఆదేశించారు. ప్రభుత్వ మూడంచెల విధానంలో సంతృప్తి స్థాయిలను నిరంతరం పర్యవేక్షిస్తుందని కావున ప్రతి అధికారి అర్జీలను క్షేత్రస్థాయిలో పూర్తిగా విచారించి సమస్యకు ఖచ్చితమైన పరిష్కార మార్గాలు చూపాలని ఆయన స్పష్టం చేశారు. పరిష్కరించిన సమస్యపై సంతృప్తి చెందని పక్షంలో మరల రీఓపెన్ అయ్యేం దుకు అవకాశాలు ఉంటా యని, కావున పూర్తి సం తృప్తి స్థాయిలోనే సమ స్యలు పరిష్కరిస్తూ గడువు దాటిన ఆర్జీలకు ఆస్కారం లేకుండా ప్రత్యేక దృష్టిసా రించా లన్నారు. ఒకసారి దర ఖాస్తు చేసిన అర్జీ మరలా అదే అంశంపై పునరావృతం కాకుండా పరిష్కారాన్ని నాణ్యతతో చూపాలని ఆయన అధికారులకు సూచించారు. అన్ని రకాల అర్జీల పరిష్కార సరళి పై కూడా ప్రత్యేక ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. నిబంధన మేరకు పరి ష్కార మార్గాలు పూర్తి స్థాయిలో చూపి మీకోసం కార్యక్రమం నిర్వహణ, పనితీరు పట్ల అర్జీ దారులలో విశ్వసనీయతను పెంపొందించాల న్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన హామీలు ఇంకా 28 పెండింగ్లో ఉన్నాయని వీటిపై అధికా రులు ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. క్షేత్ర స్థాయిలో విచారించి జిల్లా స్థాయికి పంపిన పరిష్కార ఎండా ర్స్మెంట్ను జిల్లాస్థాయి అధికారి కచ్చితంగా ఉన్నది లేనిది నిర్ధారించుకుని అర్జీదారుని ఫోటోతోపాటు ఆ యొక్క ఎండార్స్మెంటును అప్లోడ్ చేయాలని సూచించారు. పంటల భీమా పథకం రబీ 2024-25కు సంబంధించి కరపత్రాన్ని ఆయన ఆవిష్క రించారు జిల్లాలో టా టా ఇన్సూరెన్స్ కంపెనీకి రైతులు ఎకరాకు 630 రూపాయలు చెల్లించాలని ఈ పథకానికి గడువు ఈ నెలాఖరు వరకు మా త్రమే ఉందని ఆయన స్పష్టం చేశారు రైతాంగం యొక్క గడువును దృష్టి లో ఉంచుకుని తమ తమ పంటలకు ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని తెలిపారు. మండలాన్ని యూనిట్గా తీసుకుని ప్రకృతి వైప రీత్యాలు తదితర కార ణాలు మూలంగా పంట కు నష్టం వాటిల్లితే ఎకరాకు గరిష్టంగా రూ. 42 వేల వరకు బీమా పరిహారంగా పొంద వచ్చునన్నారు ఈ కార్య క్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్. ఇ కృష్ణారెడ్డి, సిపిఓ వెంకటే శ్వర్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసుబాబు, ట్రాన్స్కో ఎస్సీ ఎస్.రాజబాబు ఎల్డీఎం కేశవ వర్మ, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి పి జ్యోతిలక్ష్మి దేవి,, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర, జిఎస్డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ ఎస్ త్రినాధరావు, కార్మిక శాఖ సహాయ కమిషనర్ టీ నాగలక్ష్మి, జిల్లా సమా చార పౌర సంబంధాల అధికారి కె. లక్ష్మీనారాయణ, వ్యవసాయ మా ర్కెటింగ్ ఏడి కె విశాలాక్షి, వివిధ శాఖలకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును మర్యాద పూర్వకంగా

# కలిసిన బత్తుల



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్:** ఆంధ్రుల చిరకాల స్వప్నం పోలవరంప్రాజెక్టు సందర్శనార్థం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పోలవరం ప్రాజెక్టును సందర్శించి, అక్టోబర్ 2026 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితులను తిలకించి,పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడానికి విచ్చేశారు. ఆయనకు రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, జల వనరులశాఖ కార్యదర్శులు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించిన మంత్రి సుభాష్

**కెన్సర్ బాధితుడికి సొంత నిధులతో ఆర్థిక సాయం**



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** అనారోగ్య సమస్యలతో బాధపడు తున్న వ్యక్తి కి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం రామ చంద్రపురంలో ఆయన ఇంటి వద్ద అందించారు. రామచంద్రపురం నియోజ వర్గంకే గంగవరం మండలం బ్రహ్మపురి గ్రామానికి చెందిన మేడ ఏడుకొండలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మెరుగైన వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నిధికి దరఖాస్తు చేసుకున్నారు.వారి అనారోగ్య సమస్యలను గుర్తించిన ప్రభు త్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో రూ.30 వేల నిధులు విడుదల చేసింది. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 30 వేల రూపాయల చెక్కును మేడ ఏడుకొం డలుకు, మంత్రి చేతుల మీదుగా అందజే శారు. అలానే అనారోగ్యంతో బాధపడు తున్న, నిరుపేద కుటుంబానికి చెందిన రామచంద్రపురం తొరంవారి వీధికు చెందిన మచ్చా వీరభద్రరావుకు రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. సోమవారం రామచంద్ర పురంలోని మంత్రి గృహానికి వచ్చిన వీరభద్రరావు భార్య దేవి తన భర్త క్యాన్సర్ వ్యాధితో పలు ఇబ్బందులు పడుతూ, అనారోగ్యంతో మంచానపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. తక్షణం స్పందించిన మంత్రి సుభాష్ తన సొంత నిధులను హెచ్చించి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిం చారు. మంచి వైద్యం అందించి త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు.మానవతా దృక్పథంతో మంత్రి సుభాష్ స్పందించి ఆర్థిక సహాయం అందించటం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, లబ్ధిదా రులు తదితరులు పాల్గొన్నారు







ఏసుక్రీస్తు చూపిన

# బాటలో నడవాలి

**డిప్యూటీ డైరెక్టర్ ఎస్.అబ్రహాం**

**రాజవోలు, విశ్వంవాయిస్ న్యూస్ :**

త్యాగం, శాంతి, ప్రేమతో దేన్నైనా సాధించవచ్చునని, ఈ విషయాన్ని ఏసుక్రీస్తు శఖూంతి సందేశాన్ని సమాజానికి అందించారని విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు ఎస్.అబ్రహాం అన్నారు. రాజమహంద్రవరం రూరల్ మండలం రాజవోలు గ్రామంలోని రమాదేవి గార్డెన్స్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రాజమహేంద్రవరం డివిజన్ ఎంప్లాయిస్, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ కాన్ఫడరేషన్(న్యూఢిల్లీ) మరియు ఏపీ ప్రేయర్ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్రహాం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు చూపిన బాటలో నడవడం ద్వారా శాంతి సమాజాన్ని నెలకొల్పాలన్నారు. ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ కాన్ఫడరేషన్(న్యూఢిల్లీ) రాజమహేంద్ర వరం శాఖ అధ్యక్షుడు చింతా సురేష్ నేతృత్వంలో గత 13 సంవత్సరాలుగా క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తుండడాన్ని ఆయన అభినందించారు. సురేష్ అంకితభావాన్ని పలువురు ఉద్యోగుల ప్రతినిధులు ప్రశంసించారు. ప్రముఖ పాస్టర్, టీవీ స్పీకర్ ఎం.ఎస్.సునిత్‌వర్ధన్ మాట్లాడుతూ మానవాళిపై దేవునికి ఉన్న ప్రేమ గొప్పదన్నారు. వారి రక్షణకు ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారన్నారు. సమావేశానికి రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘం అధ్యక్షుడు సానబోయిన రామారావు, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ కాన్ఫడరేషన్ (న్యూఢిల్లీ) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బద్దె జార్జి ఆంథోని, రిటైర్డ్ డైట్ ప్రిన్సిపాల్ అప్పారి జయప్రకాష్, జిల్లా విజిలెన్స్ అండ్ మైనార్టీ సభ్యులు ఎల్‌వీ ప్రసాద్, పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఎ.అశోక్‌రాజ్, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుడు జె.జాకబ్, పాస్టర్ టాటా విక్టర్, ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ఎం.రవికుమార్, సామాజికవేత్త తాళ్లూరి రవిరాయల్, యార్లగడ్డ ప్రసాద్‌చౌదరి, నాగునాయుడు, మత్తేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విజయ దుర్గ మాత ఆలయంలో

# అంగ రంగ వైభవంగా ధ్వజస్తంభ స్థాపన

**మహా అన్నదాన కార్యక్రమం**





**కూనవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామ రాజు జిల్లా, కూనవరం మండలం కేంద్రంలోని శ్రీ విజయ దుర్గ మాత ఆలయంలో ఎంతో అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ స్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి దూర ప్రాంతాల నుంచి వేద పండితులను పిలిపించి, హెూమాలను,ప్రత్యేక పూజలు జరిపించి, ధ్వజస్తంభ స్థాపన చేసినారు. ధ్వజస్తంభ స్థాపనకు ప్రతి గృహంలో ఉన్న ఆడబిడ్డలు దూర ప్రాంతాల నుంచి వచ్చి, వారి అన్నదమ్ములచే ఆశీస్సులు,నూతన వస్త్రాలను అందుకున్నారు. గ్రామం మొత్తం పండగ వాతావరణం సంతరించుకుంది. ప్రతి గృహం నందు పండగ వాతావరణం నెలకొంది. ధ్వజస్తంభ స్థాపన తర్వాత యాలం రామకృష్ణ,మంజుల దంపతులచే మహాఅన్నదాన కార్యక్రమం జరిగినది. ఈ అన్నదాన కార్యక్రమానికి దాదాపు 2000మంది హాజరయ్యి అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ ధ్వజస్తంభ స్థాపనకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చారని ఆలయ నిర్వహకులు శ్రీ శాఖ వెంకట్రావు భవాని తెలిపారు.ఈ కార్యక్రమం గ్రామస్తులు అందరి సహాయ సహకారాలతో ఎంతో వైభవంగా జరిగినది.

జిల్లా పోలీస్ కార్యాలయంలో

# ప్రజాసమస్యల పరిష్కార వేదిక



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వారి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 58మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీతెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం జె వి భాస్కరరావు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అమలాపురంలో టిడ్కో చైర్మన్ వేములపాటి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురానికి విచ్చేసిన రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్‌ని కలిసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు. అమలాపురం బోడసకుర్రులో నిర్మించిన టిడ్కో గృహ సము దాయ వాసులు పడుతున్న ఇబ్బందులపై చైర్మన్‌కు ఎమ్మెల్యే వివరించారు. అయితే జనసేన రాష్ట్ర నాయకులు వేములపాటి అజయ్ కుమార్ టిడ్కో చైర్మన్ గా బాధ్యత లు చేపట్టి తొలిసారిగా అమలాపురం వచ్చినా స్థానిక జనసేన నేతల్లో ఐక్యత కనిపించలేదు. ఎప్పటిలాగే ఒక వర్గం మాత్రమే ఆయన కార్యక్రమాలకు హాజరైంది. కనీసం జిల్లా, రాష్ట్ర స్థాయి పదవులు వున్న నేతలకు సమాచారం లేదని వారు మండి పడుతున్నారు. జనసేన నేతలని అనైక్యత మరోసారి ప్రస్ఫుటమయ్యింది.

## సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



**ఆలమూరు (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్:** రెవిన్యూ సంబధిత సమస్యలతో పాటు అర్హులైన లబ్దిదారులు అందరికీ సంక్షేమ పథకాలను అందజేసేందుకు ఈ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ కె.జె.ప్రకాష్‌బాబు, ఎంపీడీవో ఐ.రాజు అన్నారు. మండలంలోని చింతలూరులో సోమవారం రెవెన్యూ సదస్సు వారు నిర్వహించారు. ఈసదస్సుకు ముందు గ్రామంలో ర్యాలీగా పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి వారు తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు వైట్ల గంగరాజు, నూకాంబిక ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వైట్ల శేషుబాబు, ఆర్ఐ టి.రామా యమ్మ, మండల సర్వేయర్ ప్రభావతి, కార్యదర్శి వి.వేణి, విఆర్వో రాజశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### 49వ బాస్కెట్ బాల్ నేషనల్ సబ్ జూనియర్ బాయ్స్,
## గర్ల్స్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు




**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** రామచంద్రపురం లో శ్రీ కృతివెంటి పెర్రాజు పంతులు కళాశాల క్రీడా ప్రాంగణంలో రామచంద్రపురం బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు బిఎఫ్ఐ స్పోర్ట్స్ కిట్స్ అందించడం జరిగిందని నేషనల్ బాస్కెట్ బాల్ జనరల్ సెక్రటరీ మరియు ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ సెక్రటరీ గన్నమని చక్రవర్తి తెలిపారు.ఈ కార్యమానికి ముఖ్య అధితులుగా బాస్కెట్ బాల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ అక్టోబర్ 7 నుండి 10 జరిగిన సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ 18 మంది క్రీడాకారులులను ఆంధ్రప్రదేశ్ లో పలు జిల్లాల నుండి సెలక్ట్ చెయ్యడం జరిగిందని,అయితే ఈ క్రీడాకారులకు రామచంద్రపురం బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిఎఫ్ఐ కోచ్ బి.సంతోష్ కుమార్ పర్యవేక్షణలో జరిగిందన్నారు. ఇందులో 12 మంది క్రీడాకారులను సెలక్ట్ అయ్యారని వీరిని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే 49 వ సబ్ జూనియర్ బాయ్స్ మరియు గర్ల్స్ నేషనల్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ ట్రోపిలో ఆంధ్రప్రదేశ్ తరుపున పాల్గొంటారని చక్రవర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చెలికాని రామారావు,నాగ సతీష్,గొల్లపల్లి కృష్ణ మరియు గాధంశెట్టి శ్రీధర్,జె దుర్గారావు, బి.కృష్ణమోహన్, పద్దల వాసు,ఎం అప్పన్న,సుధా శ్రీను పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి ట్రస్ట్ 15వ వార్షికోత్సవం సందర్భంగా వృద్ధులకు, వికలాంగులకు సహాయం



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్:** ద్రాక్షారామలో శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఫర్ సోషల్ వెల్ఫేర్ విశాఖపట్నంకు చెందిన శివకోటి మధు సూధనరావు ఆధ్వర్యంలో ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి అతిథి గృహం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో 700 మంది వృద్దులకు, వికలాంగులకు, మహిళలకు సుమారు 3లక్షలు విలువైన చీరలు,దుప్పట్లు, మరియు వారందరికీ భోజనం,బాబా వారి ప్రసాదం అందజేసినారు. అనంతరం మధుసూదనరావు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం డిసెంబర్ నెలలో తమ బృందం 50మంది సభ్యులుతో కలిసి విశాఖపట్నం నుండి ద్రాక్షారామ వచ్చి బాబా వారి ఆశీస్సులతో పేదవారికిమేము సేవ చేస్తున్నామనితెలిపారు.మా సంస్థ వారు విశాఖపట్నంలో కే.జీ.హెచ్ వద్ద ప్రతీ రోజూ 500 మందికి ఉచితంగా భోజనం ఏర్పాటు చేస్తామని తెలిపారు.నేటికి 15 సంవత్సరాలు నుండి నిరంతరంగా మా బృందం ద్రాక్షారామ వచ్చి పేద వారికి ఉచితంగా బట్టలు, భోజనం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాట్ల అప్పారావు, దాడి భాస్కర్, పి.శ్రీనివాస్, జె.చంద్రశేఖర్, ఐ.రవికిరణ్,



బి.శ్రీకాంత్, ఎస్వీఆర్ రాజు,వై. నాగేశ్వరరావు, ఎం.కామేశ్వర రావు, వై.రోజారాణి, ఎం.పద్మావతి, వై.విజయ తదితరులు పాల్గొన్నారు

## ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ కన్నుమూత

**న్యూఢిల్లీ :** ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ (73) కన్నుమూశారు. రక్తపోటు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన రెండు వారాల క్రితం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమించడం వల్ల జాకీర్ హుస్సేన్? తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. అయితే ఆయన చనిపోలేదని, పరిస్థితి విషమంగా ఉందని, చికిత్స అందు తోందని కుటుంబ సభ్యులు తెలిపారు. తాజాగా ఆయన మరణాన్ని ధ్రువీకరించారు. జాకీర్ మృతి పట్ల పలువురు సంతాపం తెలుపుతు న్నారు. తబలా మ్యాస్ట్రోగా ప్రఖ్యాతిగాంచిన జాకీర్ హుస్సేన్ 1951 మార్చి 9న ముంబయిలో జన్మించారు. ప్రముఖ తబలా వాయిద్యకారుడు అల్లారఖా పెద్ద కుమారుడైన జాకీర్‌హుస్సేన్ చిన్నప్పటి నుంచే తండ్రి బాటలో నడిచారు. ఈ క్రమంలో హిందుస్థానీ క్లాసికల్ మ్యూజిక్, జాజ్ ఫ్యూజన్‌లో నైపుణ్యం సాధించి తనదైన ముద్ర వేశారు. ఏడేళ్ల వయసులోనే తొలి ప్రదర్శన ఇచ్చిన ఆయన వందలాది ప్రదర్శనల తో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. అనేక అల్బమ్‌లు సైతం చేసిన ఆయన.. 1980వ దశకంలో పలు చిత్రాలకు పని చేశారు. 1990లో కేంద్ర ప్రభుత్వం నుంచి సంగీత నాటక అకాడమీ అవార్డు, సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్, 2018లో రత్న సదస్యను అందుకున్నారు. హుస్సేన్ మిక్కీ హార్ట్, గియోవన్నీ హిడాల్గోతో కలిసి గ్లోబల్ డ్రమ్ ప్రాజెక్ట్



కోసం ప్రపంచ సంగీత ఆల్బమ్ విభాగంలో గ్రామీ అవార్డును గెలుచుకున్నారు. 2024 ఫిబ్రవరిలో మూడు గ్రామీలను కూడా స్వీకరించారు. కేంద్ర ప్రభుత్వం ఆయనను 1988లో పద్మశ్రీ, 2002లో పద్మభూషణ్, 2023లో పద్మవిభూషణ్ లతో సత్కరించింది. 1999లో యూఎస్ నేషనల్ ఎండోమెంట్ ఫర్ ది ఆర్ట్స్ ద్వారా నేషనల్ హెరిటేజ్ ఫెలోషిప్‌తో జాకీర్ హుస్సేన్‌ను సత్కరిం చారు. తర్వాత..ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ భారతీయ శాస్త్రీయ సంగీతానికి ప్రపంచ రాయ బారిగా గుర్తింపు పొందారు. జాకీర్ హుస్సేన్‌ను అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా వైట్‌హౌస్‌కు ఆహ్వానించారు. తద్వారా తొలిసారి గా వైట్‌హౌస్‌లోకి వెళ్లేందుకు ఆహ్వానం అందుకున్న తొలి భారతీయ సంగీతకారుడిగా జాకీర్ హుస్సేన్ గుర్తింపు పొందారు. ఆరు దశాబ్దాల పాటు సాగిన సంగీత ప్రయాణంలో మన దేశంతో పాటు ఎంతో మంది అంతర్జాతీయ కళాకారులతో కలిసి పనిచేశారు.

## రైతు సమస్యల పరిష్కారమే ధ్యేయం

### అర్డిఓ అఖిల



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** దీర్ఘకాలంగా వున్న రైతు సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సు లు నిర్వ హిస్తుందని రామచంద్రపురం రెవెన్యూ సబ్ డివిజన్ అధికారి దేవరకొండ అఖిల పేర్కొన్నా రు. రామచంద్రపురం నియోజకవర్గం లోని పామర్రు గ్రామంలో బుదవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామసభకు ఆర్డీవో అఖిల హాజరయ్యా రు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజన్ అధికారి, నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారి అఖిల మాట్లాడుతూ రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు సిసిఆర్సి కార్డులు అన్ని రకాల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. భూ అక్రమంలో జాయింట్ ఆర్పిఎం సబ్ డివిజన్లు టైటిల్ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులను గ్రామ సభల్లో స్వీకరిస్తున్నామని స్పష్టం చేశారు . రామచంద్రపురం డివిజన్ పరిధిలో బుధవారం నిర్వహించిన గ్రామ సభల్లో రామచంద్రపురం మండలంలో 14,కే. గంగవరం మండలంలో 26, కపిలేశ్వరపురం మండలంలో 7, రాయ వరం మండలంలో 14 మొత్తం 61 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి అగ్రికల్చర్, మండల స్పెషల్ ఆఫీసర్ ఏ.వి. రంగారావు, తహశీల్దార్ బండి ముత్యుంజయ రావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండుతున్న పొలాలు..

- - విద్యుత్ సరఫరా లేక సాగు పనుల్లో వెనుకబాటు...
- రైతులకు 12 గంటల విద్యుత్ ఇవ్వాలి...
- తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్...



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** రైతులకు ప్రభుత్వం ఏడు గంటలు విద్యుత్ ఇస్తుందని చెబుతున్నారని వాస్తవానికి ఏడు గంటలు సరఫరా కావడం లేదని రైతులు ఆరోపించారు. మండపేటకు చెందిన రైతులు సోమవారం తహసిల్దార్ కార్యల యంలో ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. రైతులు మాట్లా డుతూ మండపేట అర్బన్, రూరల్ ప్రాంతాల్లో పంట పొలాల్లో వ్యవసాయ పనులు కోసం నీటి ఎద్దడి ఏర్పడిందన్నారు.విద్యుత్ సరఫరా లేకపోడవం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. వాస్తవానికి ఏడు గంటలు ఇస్తున్నామని చెబుతున్నారని కానీ తమకు ఇవ్వడం లేదని పేర్కొన్నారు.తమకు న్యాయం చేయాలని ప్రతి రోజూ పగలు 12 గంటలు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు కూడా వినతి పత్రాన్ని అందజేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు మల్లిపూడి గణేష్, సిద్దిరెడ్డి రామకృష్ణ, ముత్యాల ఆబ్బు, బొళ్ల రామారావు, నిమ్మలపూడి వెంకట్రావు, పెద్ద సంఖ్య లో రైతులు పాల్గొన్నారు.

## పీఎంపి క్యాలెండర్ ఆవిష్కరణ

### శ్రీ సాయి తేజస్వి ఆర్థోఫెడిక్ డ న్యూరో ఫిజియోధెరపీ క్లినిక్ సౌజన్యంతో...

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** కమ్యూనిటీ పారామెడిక్స్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(పియంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆద్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మండపే ట రూరల్ శాఖ నూతన క్యాలెండర్ జిల్లా అధ్య క్షులు కోన సత్యనారాయణ ఆవిష్కరించారు. శ్రీ సాయి తేజస్వి ఆర్థోఫెడిక్, న్యూరో ఫిజియోధెరపీ క్లినిక్ సౌజన్యం తో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ క్రాంతి, సాయి తేజస్వి ఫిజియేధెరపిస్టు సాయి తేజస్విలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 2025 నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి ఏంపీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బల్లా



వెంకట రమణ, మండల ప్రధానకార్యదర్శి యీరవాడ రవికుమార్, కోశాదికారి వానపల్లి కనకరాజు, పొన్నాడ శ్రీనివాస్, యీరవాడ ఏడుకొండలు, జోగా సత్యనారాయణ, మేకా రామకృష్ణ, పెదపాటి విష్ణు, యేడిద లక్ష్మణా చార్యలు, త్రిమూర్తులు, వెంకటేశ్వరరావు, గాలింకి నాగేశ్వరరావు, శ్రీనివాస్, రమేష్, చంద్రశేఖర్ పియంపిలు పాల్గొన్నారు.

## శ్రీతేజను పరామర్శించిన మందకృష్ణ

**హైదరాబాద్ :** సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో గాయ పడిన బాలుడు శ్రీతేజను పరామ ర్శించేందుకు ఇప్పటి వరకు సినీ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు రాక పోవడం శోచనీయమని ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షు డు మందకృష్ణ మాదిగ అన్నారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజను మందకృష్ణ పరామర్శించి..



బాలుడికి అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. అల్లు అర్జున్.. బాధిత కుటుంబానికి రూ.కోటి అందించాలని.. శ్రీతేజ, అతని సోదరి చదువుకయ్యే ఖర్చులు భరించాలన్నారు.

## మళ్లీ బలపడిన మెగా బంధం..!

### - ఆ గొడవలకు చెక్ పడినట్లే అంటూ మురిసిపోతున్న మెగా, అల్లు ఫ్యాన్స్..!



**హైదరాబాద్ :** మెగా బంధం మళ్లీ బలపడింది. ఇన్నాళ్లూ ఊరేగిన ఊహాగానాలు బిత్తర పోతున్నాయి. సోషల్ మీడియాలో పేట్రేగిన ప్రచారాలు తలదించు కుంటున్నాయి. మెగా, అల్లు ఫ్యామిలీలో గొడవలు అంటూ గోల చేసిన గొంతులన్నీ చడీ చప్పుడు చేయడం లేదు. ఆ మెగా కలయిక ఎన్నో ప్రచారాలను పటాపంచలు చేసింది. ఆ మెగా సన్నివేశం ఆప్యాయతలకు ఆహ్వా నం పలుకుతోంది. తెలుగు సినీ ఇండస్ట్రీలో మెగా హీరో ఐక్యమత్యం చూస్తే ఎవ్వరికైనా ముచ్చట వేస్తుంది. ఈ ఫ్యామిలీలో ఏ ఒక్కరికి ఏ చిన్న కష్టం వచ్చినా.. మెగా ఫ్యామిలీ మెంబర్స్ అంతా మేమున్నాం అంటూ కదిలివస్తారు. అల్లు అర్జున్ అరెస్ట్ ఎపిసోడ్ లో అచ్చం ఇదే జరిగింది. వీరి ఆప్యాయతల ముందు చిన్న చిన్న గొడవలు చిన్నబుచ్చుకున్నాయి.

సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ అరెస్ట్ వార్త వినగానే.. మెగాస్టార్ చిరంజీవి వెంటనే కదిలివచ్చారు. ఆయన భార్య సురేఖ, తమ్ముడు నాగబాబు కూడా అల్లు ఇంటికి చేరిపోయారు. ఇక అల్లు అర్జున్ కూడా తన ఫ్యామిలీతో కలిసి చిరంజీవి ఇంటికి వెళ్లారు. వీరంతా హ్యాపీగా ఒకే చోట చేరారు. ఈ సన్నివేశాలను చూసిన మెగా, అల్లు ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు. ఫ్యామిలీ గొడవలకు చెక్ పడినట్లేనని మురిసిపోతున్నారు. అల్లు అర్జున్ అరెస్ట్‌లో ట్విస్టులే కాదు ఫ్యామిలీ ఎమోషన్స్ కనిపించాయి. అయోమయంలో ఉన్న ఫ్యాన్స్ కి హ్యాపీ ఎండ్ దొరికినట్లైంది. మెగా, అల్లు ఫ్యామిలీ కలయిక ఆత్మీయతలకు, అనుబంధా లకు అర్థాన్ని చాటి చెప్పింది.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాలు

**ఆలమూరు (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరుకొని 20 ఏళ్ళు దాటిందని, వెంటనే నూతన భవనం నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్ చేసింది. ఈ అంశంపై సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాలేజీ ఎదుట విద్యార్థులు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. జిల్లా అధ్యక్షులు వెంకట్ మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్స్ రోజు రోజుకీ తగ్గుతూ వస్తున్నాయని, 12 గ్రామాల పేద, మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటులో ఉన్నటువంటి ఈ




ప్రభుత్వ కళాశాలను కాపాడుకోవాలన్నారు. ఎప్పుడు కూలిపోతాయో తెలియని, బీటలు వాలిన గోడలు మధ్య విద్యార్థులకు రక్షణ లేదన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకముందే, కళాశాల నూతన భవన నిర్మాణం చేపట్టాలన్నారు. కళాశాల సరిహద్దులు సర్వే చేయించి కబ్జా దారులు నుండి కాపాడి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. కొందరు విద్యార్థులు చదువుకు స్వస్తి చెప్పి కూలి పనులకి వెళ్తున్నారని, వెంటనే విద్యార్థులకు మౌలిక సదుపాయాలుతో కూడిన కళాశాల భవనం వెంటనే నిర్మించాలి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు చిరు, ఉదరు, వినరు, లావణ్య, తదితర వందలాది విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రాజ్యసభ సభ్యులు (ఎంపీ)గా
# సానా నియామకం పట్ల తలాటం హర్షం

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్ బాబు నేడు పార్లమెంట్లో రాజ్యసభ సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేయడం తమకు ఎంతో ఆనందగా ఉందని సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ పేర్కొన్నారు. కాకినాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ మునిసబువీధిలోగల సానా సతీష్ బాబు ఫౌండేషన్ కార్యాలయంలో సానా సతీష్ బాబు రాజ్యసభ సభ్య డుగా బాద్యతలు స్వీకరించిన సందర్భంగా సంబరాలు జరుపు కున్నారు. ఈసందర్భంగా సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ మాట్లాడుతూ ఒక సాదారణ వ్యక్తిగా జీవితం ప్రారంబించి అంచెలంచెలుగా రాజ్యసభ సభ్యుడుగా ఎదగడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# తాళ్లరేవు మండల డిసి చైర్మన్‌గా భాస్కర్ రాజు

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** తాళ్ళరేవు మండల డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గా వేగేశ్న భాస్కర్‌రాజు, వైస్ చైర్మన్‌గా ఎం శ్రీనివాసరావులను ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ విప్ దాట్ల సుబ్బరాజు తాళ్లరేవులో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రకటించారు. ఈ సమావేశంలో చైర్మన్ వైస్ చైర్మన్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణ రావు, కట్టా త్రిమూర్తులు, మందాల గంగ సూర్యనారాయణ, నడిం పల్లి వినోద్ తాళ్లరేవు మండల తదితర నాయకులు కార్యకర్తలు ఈ సమావేశంలో ఉన్నారు.





## 17, 18న ఆర్.జి.ఎస్.ఎ.
# కార్యాచరణ ప్రణాళికా శిక్షణ..!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (స్టేబుల్ డెవలప్మెంట్ గోల్స్ - ఎస్.డీ.జి)ను సాధించడంలో 2.78 లక్షల గ్రామీణ స్థానిక సంస్థలకు సహాయ పడుతున్న కేంద్రప్రభుత్వ ప్రాయోజిత రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ (ఆర్.జి.ఎస్.ఎ) పథకంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లోని అన్ని మండలాల్లోనూ అందరు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, సర్పంచులు, 1 నుండి 5 గ్రేడ్ల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు ఈ నెల 17, 18 వ తేదీల్లో కార్యాచరణ ప్రణాళికా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ సంచాలకుల ఆదేశాల ప్రకారం డి.పి.ఆర్.సి. ప్రిన్సిపాల్, కాకినాడ జిల్లా ప్రజా పరిషత్తు ముఖ్య కార్య నిర్వహణాధికారి సూచనల మేరకు నిర్వహించే ఈ ద్విదిన శిక్షణను ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రెండు బ్యాచ్ లుగా ఇస్తారు. ఈ శిక్షణలో ఆర్.జి.ఎస్.ఎ. కార్యాచరణ ప్రణాళిక - 2025-2026 సంబంధించిన సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు సంయుక్తంగా చేపట్టాల్సిన అంశాలపై వివరిస్తారు. ఈ శిక్షణలో భాగంగా శంఖవరం మండలం 14 పంచాయతీల్లోని 150 మందికీ శిక్షణ ఇస్తున్నట్లు మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారి ఎస్.ఎస్.శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేళంగి, పెదమల్లాపురం, శంఖవరం ఏడు పంచాయతీల్లోని 75 మంది సమూహానికీ మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. సదరు షెడ్యూలు ప్రకారం అందరు పంచాయతీ కార్యదర్శులు, అందరు గ్రామ పంచాయతీ సర్పంచులు, అందరు గ్రామ సచివాలయ సిబ్బంది కూడా ఈ రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలకు విధిగా హాజరు కావాలని శంఖవరం మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారి ఎస్.ఎస్.శర్మ ఆ ప్రకటనలో పిలుపును ఇచ్చారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో రాష్ట్ర అధికార్ల ఆకస్మిక తనిఖీలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కూలు ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ కె.నాగేశ్వర్రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ గ్రామీణ రక్షిత తాగునీరు సరఫరా విభాగం స్టేట్ కోఆర్డినేటర్ (అబ్జర్వర్) దవళ వెంకటకృష్ణ మూర్తి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లోని మౌలిక సదుపాయాల ఏర్పాటు, నిర్మాణాలు, ప్రగతిపై, ఇంకా అవసరతలపై సమగ్ర తనిఖీలు చేపట్టి వాస్తవ పరిస్థితులపై సమగ్ర నివేదికను సమర్పించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ ఆదేశాలను జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తనిఖీల్లో అంతర్భాగంగా శంఖవరంలోని రౌతులపూడి, శంఖవరం మండలాల ఐసిడిఎస్ కార్యాలయం పరిధిలోని గ్రామాల్లో ఈ అధికారులు ఇరువురూ సంయుక్తంగా విస్తృతంగా పర్యటించారు. శంఖవరం మండలం పరిధిలోని గొంధి కొత్తపల్లిలోని రెండు అంగన్వాడీ కేంద్రాలను, జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలను, మన బడి, నాడు - నేడు పథకం నిధులతో శంఖవరంలో నిర్మించిన అంగన్వాడీ కేంద్రం 8 ను, మండపం గ్రామంలో సొంత భవనాల్లోని 1, 2 అంగన్వాడీ కేంద్రాలను, అలాగే స్థానిక మండల ప్రజా పరిషత్తు ప్రాధమిక పాఠశాలలో కోలొకేటెడ్ అంగన్వాడీ కేంద్రం 3 ను అధికారుల ద్వయం సందర్శించారు. శంఖవరం అంగన్వాడీ కేంద్రం 8 లో ఓ చిన్నారి బాలుడు ఏడిద ధనుష్ తాను నేర్చుకున్న చిలుకా - పావురం కథను చెబుతానని తన ఆసక్తిని వెల్లడించగా ఆ బాలుడిని కోఆర్డినేటర్ కె.నాగేశ్వర్రావు తన దగ్గరకు అక్కున చేర్చుకుని కథని విని, మిగతా పిల్లలతో తప్పట్లు కొట్టించి ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత సాక్షం పథకంలో భాగంగా అంగన్వాడీ బడుల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన పోషణ వాటికలను (కిచెన్ గార్డెన్స్) పరిశీలించారు. ఈ పరిశీలించిన 8 అంగన్వాడీ కేంద్రాల సొంత భవనాల్లోని కేవలం మూడింటికి మాత్రమే ప్రహరీ గోడలు ఉన్నట్టు, మిగతా ఐదింటికీ లేనట్టు గుర్తించారు. ప్రహరీ గోడలు లేని మిగతా 5 అంగన్వాడీ కేంద్రాల భవనాలకు కూడా ప్రహరీ గోడలు అవసరమని గుర్తించి, వాటి నిర్మాణానికి నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపాలని సీడీపీఓ. తేపర్తి దేవీరత్న పద్మావతిని అధికారులు సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లోని ప్రీస్కూల్ విద్యార్థులకు తాగు నీరు, మరుగు దొడ్ల సౌకర్యాలు అవసరమని ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిందని, అందువల్ల సొంత భవనాలున్న అన్ని అంగన్వాడీ కేంద్రాలకు కూడా ఈ సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కూలు ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ కె.నాగేశ్వర్రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ గ్రామీణ రక్షిత తాగునీరు సరఫరా విభాగం స్టేట్ కోఆర్డినేటర్ దవళ వెంకటకృష్ణ మూర్తి స్థానిక మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ తేపర్తి దేవీరత్న పద్మావతి, శంఖవరం మండల విద్యాశాఖాధికారి టి.గోవింద్, ఐసీడీఎస్. శంఖవరం సెక్టార్ ఈఓ అరుణశ్రీ, మండల విద్యాశాఖ సీఆర్పీ దూడిపూడి రాజబాబు, టిఏ. సురేష్, సచివాలయం ఇంజినీరింగ్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్త నాగాబత్తుల రత్నకుమారి, అంగన్వాడీ, గొంధి కొత్తపల్లి జడ్పీ హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడకం, సైబర్ నేరాలపై
# విద్యార్థులకు వన్‌టౌన్ ట్రాఫిక్ సిఐ అవగాహన



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతోను మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం కోసం కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వుల మేరకు, కాకినాడ డీ ఎస్ పి రఘువీర్ విష్ణు పర్యవేక్షణ లో కాకినాడ ట్రాఫిక్ 1 ఇన్స్పెక్టర్ యన్. రమేష్, ట్రాఫిక్ 2 యస్.ఐ ఆర్ వి రత్నం తో, సర్పవరం లో ఉన్న వి ఎస్ లక్ష్మీ డిగ్రీ కాలేజీ నందు విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ రెగ్యులేషన్ పైన, హెల్మెట్ వాడకం పైన మరియు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, (ఆన్ లైన్ మోసాలు, పేక్ లోన్ మోసాలు, ఆన్లైన్ లో జాబ్స్ /వర్క్స్, డిజిటల్ అరెస్ట్) మరియు 1930, 112,100, 1972 కాల్"యొక్క ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహనలో భాగంగా మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయమై తమ కుటుంబసభ్యులకు మరియు తల్లి తండ్రులకు తెలియజేయాలనీ, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన జరుగు ప్రమాదములు గురించి, జీబ్రా లైన్స్ లేని ప్రదేశములలో రోడ్డును ఏవిధంగా దాటాలి, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి, అవగాహనను విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ అవగాహనా కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్‌గా
# ప్రమాణ స్వీకారం చేసిన టేకుమూడి లక్ష్మణరావు



**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం లాలాచెరువు లో శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం అధ్యక్షతన జరిగింది. ఈ ప్రమాణ స్వీకారం లో 15 మంది డైరెక్టర్లు చేత రెడ్డి సుబ్రహ్మణ్యం ప్రమాణస్వీకారం చేయించారు. కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం తాళ్లరేవు గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు టేకుమూడి లక్ష్మణరావు రాజమండ్రి లో ప్రమాణస్వీకారం చేశారు. టేకుముడి లక్ష్మణరావు మాట్లాడుతూ తనను రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్, ముమ్మిడివరం శాసనసభ్యులు మరియు రాష్ట్ర చీఫ్ విప్ దాట్ల సుబ్బరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ శెట్టిబలిజ జాతి పిత దొమ్మేటి వెంకటరెడ్డి కాంస్య విగ్రహాన్ని రాజమహేంద్రవరం లాలా చెరువు సెంట్రల్ ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని, వేమగిరి సెంటర్లో కూడా దొమ్మేటి విగ్రహాన్ని పెట్టి ఆలోచనలో ఉన్నామని అన్నారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ శెట్టిబలిజల అభివృద్ధికి చైర్మన్ డైరెక్టర్లు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, కాకినాడ జిల్లా తాళ్ళరేవు నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శివాలయాన్ని సందర్శించిన జనసేన ఇన్చార్జి శ్రీనివాస్

**ఆలమూరు (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీపార్వతీ సమేత విక్రమ బట్టీశ్వరస్వామి ఆలయాన్ని సోమవారం జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాసరావు సందర్శించి, స్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన శ్రీనివాస్‌కు శైవాగమ పండితులు కాళ్ళ కూరి సూరిపండు, నరేంద్రలు పూర్ణ కుంభంతో సాదర స్వాగతం పలికారు. 15 ఏళ్లుగా శివ ముక్కోటి సందర్భంగా స్వామికి అన్నాభిషేకం, యాత్రికులకు అన్న సమారాధన నిర్వహిస్తారని అర్చకులు బండారు శ్రీనివాస్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు సూరపరెడ్డి సత్య, కొత్తపల్లి నగేష్, గారపాటి శ్రీనివాస్ బండారు బాబి, వైట్ల సత్యనారాయణ, సిరినీడి పట్టాభి, చల్లా వెంకటేశ్వరరావు, చల్లా బాబి, కర్రీ సత్యనారాయణ, చీకట్ల సతీష్, రాజాని సుబ్రమణ్యం, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# 50 కేజీల గంజాయి పట్టివేత



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతా రామరాజు జిల్లా చింతూరు సబ్ డివిజన్ పరిధిలోని చింతూరు లో చింతూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చింతూరు నందు సోమ వారం అక్రమంగా తరలిస్తున్న 50 కేజీల గంజాయిని పట్టుకున్న చింతూరు పోలీసులు చింతూరు ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం గంజాయిని సీలేరు నుండి తమిళనాడు రాష్ట్రానికి అశోక్ లైలాండ్ వాహనంలో తరలిస్తున్న క్రమంలో వాహనాన్ని గుర్చించమని అలాగే వాహనంలో తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను, వారి వద్ద నుండి అశోక్ లేలాండ్ వాహనం మరియు ఒక ద్విచక్ర వాహనం ,50 కేజీలు గంజాయి అలాగే మూడు వారి సెల్ ఫోన్లను సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరిగింది అని ఎస్సై తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన అశ్వరావుపేట ప్రాంతానికి చెందిన గంజాయి మత్తుకు అలవాటు పడి ,గంజాయి రవాణా చేస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతను వద్ద రెండు కేజీలు గంజాయి ,ఒక ద్విచక్ర వాహనం ను, సెల్ ఫోన్ లను సీజ్ చేసి ,కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు.



# సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణోత్సవాలు పరిసమాప్తం

- పలువురు కళాకారులు, సేవకులకు సన్మానం
- అలరించిన ఆలయ డాక్యుమెంటరీ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలో స్వయంభువుగా వెలసిన శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవాలు ఆదివారం రాత్రి ఉత్సవాలతో ఘనంగా ముగిసాయి. ఈ నెల ఏడో తేదీ నుంచి వరుసగా తొమ్మిది రోజులు పాటు నిరవధికంగా ఈ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం రాత్రి ఆలయ ఆవరణలోని సుబ్రహ్మణ్యేశ్వర కళావేదిక వద్ద పలువురు పెద్దలు, కళాకారులకు ఘన పౌర సన్మానాలను నిర్వహించారు. హిందూ మత ధర్మాన్ని ముందుకు నడిపించేందుకు తన వంతుగా కృషి చేస్తూ, కార్తీక మాసంలో ఆలయంలోని భక్త జనులకు కార్తీక పురాణ ప్రవచనాలను భోస్తున్న ఉపాధ్యాయులు పూసపాటి శివ చంటి బాబు, ఆలయానికి సర్వాంగ సుందరంగా బునులకు మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాల అలంకరణ చేపట్టిన జీలకర్ర విష్ణు, సాంస్కృతిక కళా ప్రదర్శనల వేదికను కళాత్మకంగా అలంకరించిన కె.నూకరాజు, కళ్యాణం రోజున ఆలయానికి విశేష పూలాంకరణ చేసిన ఎస్వీఎస్ఎస్ యూత్ సభ్యులు కోలా దుర్గ, ఆలయ దేవస్థానం చైర్మన్ గాబు గంగాధర్, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ) లను ఆలయంలో నిర్వహిస్తున్న రోజు వారీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న భజన సమాజం సభ్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అందరూ కలసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఉత్సవాల్లో సేవలందించిన బాల షణ్ముఖ యువ సైన్యం సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ దేవస్థానం చైర్మన్ గాబు గంగాధర్ మాట్లాడుతూ సుమారు 70 ఏళ్ళుగా స్వామి, అమ్మ వారి కళ్యాణ మహోత్సవాలను ఏటేటా అత్యంత భక్తి శ్రద్దలతో ఎంతో వైభవంగా నిర్వహిస్తూ ఉన్నారని నిర్వాహకులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కేళంగి జనార్ధన్, జీలకర్ర లక్ష్మణరావు, ఓరుగంటి పెదకాపు, గాబు బాబ్జి, మాదేపల్లి మహేష్, కోటిలింక శివ, జీలకర్ర బుజ్జి, తోట మణికంఠ, మల్లిపాము రమణ తదితరులు పాల్గొన్నారు.

# 'కనుమ' వరకూ శంఖవరంలో నగర సంకీర్తన



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం గ్రామంలో నగర సంకీర్తన కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ భారత మాత, హరే రామ భజన బృందం సభ్యులు ఈ సంకీర్తనను నిర్వహిస్తారు. ఈ రోజు నుంచి కనుమ పండుగ వరకు ప్రతీ రోజూ తెల్లవారు జామున గ్రామంలో నగర సంకీర్తన నిర్వహిస్తారు. విష్ణువుకు ధనుర్మాసం చాలా ప్రత్యేకం గనుక ఆయన చిత్రపటాన్ని పల్లకిలో ఉంచి హరే రామ, హరే రామ, రామ రామ హరే, రామ హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే అనే నామ సంకీర్తనంతో గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. ధనుర్మాసంలో లక్ష్మీనారాయణలను పూజించడం పుణ్యప్రదమని పురాణాలు చెబుతున్నాయని, అందుకే నగర సంకీర్తనను నిర్వహిస్తూన్నామని భారత మాత, హరే రామ భజన బృందం ఈ సందర్భంగా పేర్కొంది. ఈ కార్యక్రమంలో శంఖవరం జనసేన పార్టీ అధ్యక్షుడు మేకల కృష్ణ, సకిరెడ్డి పాపారావు, సకిరెడ్డి నాగు, యశోద, చక్రమ్మ, కర్రి అమ్మాజీ, జట్ల లచ్చారావు, పెనుపోతుల అమ్మాజీ, గంగ, మద్దూరి వరహాలమ్మ, సూరిబాబు, రామలక్ష్మి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బెండపూడి వెంకన్న ఆలయం రోడ్డుకు నిధులు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి పంచాయతీ శివారు తిరుపతి అగ్రహారంలోని కొండమీద నున్న ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి కొండ దిగువ వరకు ఉన్న రోడ్డుకు 200 మీటర్ల పొడవునా కాంక్రీటు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులను ఎమ్మెల్యే వరుపు ల సత్యప్రభ మంజూరు చేసారు. ఈ ఆలయానికి ఉన్న ఏకైక రోడ్డు మార్గాన్ని గతంలో కాంక్రీటు సిమెంట్ రోడ్డుగా నిర్మించగా మిగిలినది మాత్రం మట్టి రోడ్డుగానే ఉంది. కాల క్రమంలో ఆ కాంక్రీటు సిమెం ట్ రోడ్డు కాస్తా శిధిలమై పోయింది. ఇది జీర్ణోద్ధరణకు ఎదురు చూస్తున్నది. దీంతో శంఖవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బద్ది రామా రావు, రాష్ట్ర టి.ఎన్.ఎస్.ఎఫ్. ఆర్గనైజర్ సెక్రెటరీ బద్ది రామకృష్ణ, నెల్లిపూడి తెలుగు దేశం పార్టీ క్లస్టర్ 7 ఇంచార్జ్ బద్ది వెంకటరమణ, అన్నవరం మాజీ సర్పంచ్ మెరపల నర్సయ్య బెండపూడి గ్రామస్తులతో కలిసి ప్రత్తిపాడు ఎమ్మెల్యేను ఆమె స్వగృహంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఈ మేరకు ఆమె సూత్రప్రాయంగా అంగీకరించారు.



## నగరంలో షాపింగ్ మాల్స్ తనిఖీలు చేపట్టండి

### - జాయింట్ కలెక్టర్ ను కోరిన డిసిపిసి సభ్యుడు గొట్టిముక్కల

రాజమహేంద్రవరం నగరంలో షాపింగ్ మాల్స్ పై వినియోగదారుల ఫిర్యాదుల నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు తనిఖీలు చేసేవిధంగా ఆదేశాలు జారీ చేయాలని ఆదివారం జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు ను కోరినట్లు జిల్లా వినియోగదారుల రక్షణ మండలి (డిసిపిసి) సభ్యులు గొట్టిముక్కల అనంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.జిఎస్టీ, లీగల్ మెట్రాలజీ, నగర పాలక సంస్థ, తదితర లైన్ డిపార్టుమెంట్లు తనిఖీలు చేపట్టాలని కోరారు. పండగ సీజన్ మోసాల పై అప్రమత్తంగా ఉండాలని వినియోగదారులకు పిలుపు నిచ్చారు. వ్యాపారస్తులు చేసే మోసాలను గుర్తించి వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, పరిహారం కోసం కోర్టు ఆవరణ లోని జిల్లా వినియోగదారుల పరిష్కార కమీషన్ లో ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందవచ్చన్నారు.

## వాసవి క్లబ్స్ అంతర్జాతీయ కార్యదర్శిగా బోడా ప్రకాష్ ప్రమాణ స్వీకారం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వాసవియన్ విద్యా సంకల్ప శ్రేయోభిలాషి బోడా సాయి సూర్య ప్రకాష్ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సెక్రెటరీగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల వాసవి క్లబ్ కే సి జి ఎఫ్ రాక్ కపుల్స్ రాజమండ్రి ప్రెసిడెంట్ వెత్సా అరుణ హర్షం వ్యక్తం చేశారు. వాసవి క్లబ్ లో అంచలంచెలు గా అనేక పదవులు నిర్వహించడంతోపాటు ఇంటర్నేషనల్ సెక్రెటరీగా ఆదివారం రాత్రి మధురైలో బోడా ప్రకాష్ ప్రమాణ స్వీకారం చేయడం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా చరిత్రలోనే సువర్ణ అధ్యాయంగా భావించవచ్చు అన్నారు.తొలిసారిగా రాజమ హేంద్ర వరం ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లిన ప్రకాష్ భవిష్యత్తులో మరిన్ని పద వులు అధిరోహించాలని... క్లబ్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. రాక్ కపుల్స్ కార్యవర్గం, సభ్యులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.




విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


## కూటమి ప్రభుత్వంలోనే శెట్టిబలిజల అభివృద్ధి

### - చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్‌లో శెట్టిబలిజ సామాజిక వర్గీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ తొలి నుంచి పెద్దపేట వేస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి అన్నారు.శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకులు దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ సందర్భంగా చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల నుండి లాలాచెరువు వరకు భారీ స్కూటర్ ర్యాలీ జరిగింది.ఆర్ట్స్ కళాశాల వద్ద చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి జండా ఊపి ప్రారంభించారు. శెట్టిబలిజ యువ కులతో పాటు ఆయన కూడా బైక్ ర్యాలీలో పాల్గొని ఉత్సా హాన్ని నింపారు.
ఈ కార్యక్రమంలో ఆయ న మాట్లా డుతూ శెట్టిబలిజ సంఘీ యుల సంక్షేమానికి ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు తొలినుంచి ప్రాధా న్యతనిస్తూ వస్తు న్నారని, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్‌గా నగరానికి చెందిన కుడి పూడి సత్తిబాబును నియ మించడం అభినందనీ యమన్నారు.
తమ సం ఘీయుల అభివృద్ధికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి మహా దన్నుగా తాము నిల బడ తామన్నారు.

### 18న కోటసత్తెమ్మ అమ్మవారికి

## ఆదిలక్ష్మి ఆద్వర్యంలో భోనాలు సమర్పణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
నిడదవోలు మండలం తిమ్మరాజు పాలెంలో వేంచేసియున్న శ్రీకోట సత్తెమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం నుంచి ఈనెల 18వ తేదీన 1001 మంది మహిళలతో పెద్దఎత్తున భోనాలు సమర్పించేందుకు బయలుదేరు తున్నట్టు ఎఐటిఎస్ ఎపి వుమెన్ ప్రెసిడెంట్, ప్రముఖ న్యాయవాది జి.ఆదిలక్ష్మి వెల్లడించారు. దిరాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆదిలక్ష్మి మాట్లాడుతూ గత ఏడాది కూడా ఆ జగన్మాతకు మహిళలతో చీర, సారె,కలశం,భోనం సమర్పించా మని తెలిపారు మార్గశిర పౌర్ణమి నుంచి చవితి వరకు అమ్మవారికి తిరునాళ్ల మహోత్సవాలు జరుగుతున్నాయని 18వ తేదీ బుధవారం తాము ఇక్కడ నుంచి బోనాలు తీసుకుని వెళ్లి అమ్మ వారికి సమర్పిస్తామని తెలిపారు. స్థానిక శ్రీనగర్‌లో ఉన్న తమ నివాసంలో మొదటి భోనం ఎత్తుకుంటామని, అక్కడ నుంచి గ్రామ దేవత పాత సోమాలమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారి కి చీర, సారెతో భోనం సమర్పిస్తా మని వివరించారు. ఆతరువాత ఆర్టీసి కాంప్లెక్స్ వద్దకు చేరుకుని నిడదవోలు కోటసత్తెమ్మ తల్లి ఆలయానికి బయలుదేరతా మన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ హాజరవుతారని, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం కమాం డెంట్ డాక్టర్ కొండా నరసింహారావు, అలివేలు మంగా దేవి అఖండ శంఖారావాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలు భోనం మాత్రం వారి ఇంటి నుంచి తెచ్చుకోవాలని సూచించారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ కురగంటి సతీష్, న్యాయవాది అంబటి ముర ళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కమిషన్ సభ్యులు వదిత్య శంకర్ నాయక్ జిల్లా పర్యటన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు వదిత్య శంకర్ నాయక్ తూర్పుగోదావరి జిల్లాలో మూడు రోజుల అధికార పర్యటన నిమిత్తం రావడం జరుగుతోందనీ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేసారు. డిసెంబరు15 రాత్రి 9 గంటలకి రాజమహేంద్రవరం చేరుకుని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బస చేస్తారు. డిసెంబరు 16 సోమవారం ఉదయం 8 గంటలకి ఆర్ అండ్ బి అతిథి గృహం నుంచి బయలుదేరి ఉదయం 8.15 కు బొమ్మూరు లోని ఎ జి హెచ్ ఎస్ పాఠశాలకు చేరుకుని విద్యార్థుల తో 10 గంటల వరకు ముఖాముఖి సమావేశం అవుతారు. అక్కడ నుంచి ఉ.10 గంటలకు బయలుదేరి ఉ.10.15 కడియం మండలం వేమగిరి గ్రామానికి చేరుకుని షెడ్యూల్ తెగల ప్రజలతో మ.11.30 వరకు ముఖాముఖి సమావేశం అవుతారు. అనంతరం అక్కడ నుంచి ఉ.11.30 కు బయలుదేరి కొవ్వూరు మండలం మద్దూరు గ్రామానికి మ.12 గంటలకు చేరుకుని మ.1 గంట వరకు షెడ్యూల్ తెగల ప్రజలతో ముఖాముఖి సమావేశం అవుతారు. భోజన విరామం అనంతరం మ.2 గంటలకు బయలుదేరి సా.4 గంటలకు ఆర్ అండ్ బి అతిథి గృహం కి చేరుకుంటారు. డిసెంబరు 17 ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్ అండ్ బి అతిథి గృహంలో షెడ్యూల్ తెగల ప్రజల నుంచి, సంఘాల ప్రతినిధులు నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుంది. ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ తోనూ, మ.12 గంటలకు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 3 గంటలకి పత్రిక విలేఖరులు సమావేశంలో పాల్గొంటారు.

## వేదమంత్రాలతో ధనుర్మాస మహోత్సవ పూజలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక లలితా నగర్ జమిందార్ మెట్టవద్ద గల నాసా అపార్ట్మెంట్స్ వద్ద ఉన్న శ్రీభూనీలా సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి, శ్రీపారిజాత ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద 16న సోమవారం ఉదయం వేద మంత్రాలతో ధనుర్మాస మహోత్సవ పూజలు ప్రారంభం అయ్యాయి.వందలాది భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఆలయ ధర్మకర్త శ్రీఘాకొళ్ళపు శివరామ సుబ్రహ్మణ్యం నాసా సభ్యులు శర్మ, నాయిర్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- బీసీ కార్పొరేషన్లలను నిర్వీర్యం చేసింది గత ప్రభుత్వం
- వైకాపా హయాంలో అభివృద్ధికి దూరంగా బీసీలు
- ప్రముఖులు చేతులమీదుగా లాలచెరువులో దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ
- మహాదన్ను సభలో పాల్గొన్న మంత్రులు కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
గత ప్రభుత్వంలో బీసీ కార్పొరేషన్లను అచేతనంగా మార్చారని మంత్రులు వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్ ధ్వజమెత్తారు.ముందుగా దీనిలో భాగంగా నగరంలో భారీ ఎత్తున రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల నుండి మహదన్ను సభ ప్రాంగణం వరకు బైక్ ర్యాలీని నగర ప్రముఖులు టీడీపి నాయకులు చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. లాలాచెరువు కూడలి వద్ద శెట్టిబలిజల కృషీవలుడు స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ చేశారు. రాజమహేంద్రవరంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాదన్ను సభలో మంత్రులు ప్రసంగించారు.సుభాష్ మాట్లాడుతూ జగన్ హయాంలో పేరుకే కార్పొరేషన్లు ఏర్పాటు చేశారన్నారు. అయిదేళ్ల కాలంలో ఒక్క రూపాయి కూడా కేటా యించలేదన్నారు. బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభు త్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణలో శెట్టిబలిజ కులాలను ఓసీలుగా గుర్తిస్తున్నారని, త్వరలో దీనిపై చర్చించి బీ.సీలో చేర్చేవిధంగా ముందుకెళ్తామన్నారు.ఆంధ్ర ప్రదేశ్లో వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.గతంలో 56 కార్పొరేషన్ల ఏర్పాటు చేసినా ఎక్కడా ఆభివృద్ధికి నోచుకోలేదన్నారు.గౌడ కార్పొరేషన్ చైర్మన్ మూర్తి మాట్లాడుతూ బీసీ కులాలకు తెదేపా ఎప్పుడూ అండగా నిలిచిందన్నారు.ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధి కారంలోకి రాగానే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతోపాటు తొలి బడ్జెటు లోనే రూ.39 వేల కోట్లు కేటాయించిందన్నారు. వేదికపై శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ,ఆదిరెడ్డి శ్రీనివాస్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, శెట్టి బలిజల నాయకులు పాలిక శ్రీనివాస్,టీడీపి నాయకులు చెల్లి బోయిన సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో రైతులు పొలాల సమస్యలు పరిష్కరించుకోండి

### - తాసిల్దార్ సుస్వాగతం.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
మండలంలోని ఎన్ అగ్రహారంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి 21 వినతులు వచ్చాయని తాసిల్దార్ సుస్వాగతం తెలిపారు. సోమవారం తాసిల్దార్ సుస్వాగతం ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పలువురు రైతులు తమ భూములకు సంబంధించి సమస్యలను వినతిపత్రం రూపంలో తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. పందుళ్ళ సత్యనారాయణకు సంబంధించిన జిరాయితి భూమి ఆన్లైన్లో 22ఏ మాన్యంగా నమోదయిందని, తన భూమిని 22ఏ నుండి తొలగించాలని తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు.
మొత్తం మీద రైతుల నుండి 21 దరఖాస్తులు వచ్చాయని, త్వరితగతిన వాటిని పరిష్కరిస్తామని రైతులతో అన్నారు. మండలంలో రైతులు తమ పొలాలకు సంబంధించి గాని సర్వేకు సంబంధించి గాని ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి, వీఆర్వోలు సుబ్బయ్య, దుర్గారావు, సర్వేర్లు, జనసేన పార్టీ నాయకులు ప్రగడ జోగారావు, సతీష్ ప్రసాదు రైతులు తదితరులు పాల్గొన్నారు.



### నగరాన్ని అభివృద్ధి చేస్తున్నాం..

## సుందరంగా తీర్చిదిద్దుతాం

**త్వరలోనే గుంతలు లేని నగరాన్ని చూస్తారు: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**
**9వ డివిజన్ వెంకటేశ్వర నగర్లో సీసీ రోడ్డు... డ్రైనేజీ నిర్మాణానికి శంఖుస్థాపన**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
నగరాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే సుందరమైన నగరాన్ని ప్రజలు చూస్తారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 9వ డివిజన్ వెంకటేశ్వర నగర్ మహాలక్ష్మీ ఆలయం వద్ద సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి సోమవారం ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున నగరంలో అభివృద్ధి పనులు కాస్త ఆలస్యంగా జరుగుతున్నాయన్నారు. నగరంలో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ఇటీవల ప్రారంభించడం జరిగిం దన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక నగరంలో సుమారు 9 కోట్ల 54లక్షల పనులు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.
అలాగే 22 కోట్ల 51లక్షలు పనులు జరుగు తున్నాయన్నారు. ఇంకా 3 కోట్ల 90 లక్షల పనులు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకా 3 కోట్ల 42 లక్షల పనులు టెండర్ స్టేజ్ లో ఉన్నాయన్నారు. 70 కోట్ల పనులు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల్లో పనులు ప్రారంభించ గలిగాము అంటే అది ఎన్డీఏ కూటమికి అభివృద్ధి పట్ల ఉన్న బాధ్యత అన్నారు. ప్రజలకు ఏదైతే అవసరమో ఆ పనులు మాత్రమే చేస్తాం కానీ గత వైకాపా నేతల్లా పబ్లిసిటీ కోసం మాత్రం ఏ పని చేయమన్నారు. నగరానికి 70 కోట్ల పనులు అవసరం పడతా ఉన్నాయంటే గత ఐదు సంవ త్సరాలు వైకాపా పాలకులు ఏం చేయలేదని స్పష్టం గా అర్థమవు తోందన్నారు. ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం కోసం తాము కృషి చేస్తున్నామన్నారు.
ఏది ఏమైనా ఆరోగ్యకర రాజమండ్రి, గుంతలు లేని సుందరమైన నగరాన్ని ప్రజలు త్వరలోనే చూస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కోసూరి చండ ప్రియ, వాసిరెడ్డి బాబీ, మరుకుర్తి శివ యాదవ్, చొప్పర్ల భద్రం,మహ్మద్ ఖాన్, సలాది ఆనంద్, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఏజెన్సీ పేరుతో ఇసుక పై

## అధిక వసూళ్లు అధికారుల కుమ్మక్కు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కి గ్రీవెన్స్ లో డిఆర్ఓ సీతా రామ్మూర్తికి రాజమండ్రి రూరల్ మండలం భారతీయ జనతా పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. బిజెపి పర్యటనలలో భాగంగా అందిన ఫిర్యాదులపై విచారణ చేసి గాయత్రీ, కాతేరు ఇసుక ర్యాంపులలో గమనించిన అవకతవకలు, అక్రమాలు డి.ఆర్.ఓ ద్వారా కలెక్టర్ దృష్టి కి తీసుకొచ్చారు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపీశ్రీనివాస్,రూరల్ నియోజకవర్గ కొ కన్వీనర్ యానాపు ఏసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచిత ఇసుక ప్రవేశం పెట్టారు.కానీ ఆది అమలు చేయడంలో అధికారులు విఫలం అవుతున్నారు.బోటు ర్యాంపులు సొసైటీలకు ఇచ్చారు కానీ వారు తరలిస్తున్న ఇసుక కు నిర్వహణ ప్రయివేట్ ఏజెన్సీ కి ఇచ్చారు వారు గుత్తధిపత్యంగా నిబంధనలను ఉల్లంగిస్తున్నారు ఇసుకను ప్రభుత్వం సూచించిన దానికంటే అధిక రేటుకు అమ్ముచున్నారు ఇది ఏ విధంగా ఉచితం అవుతుంది అని ప్రశ్నించారు. ఏజెన్సీ చార్జల పేరుతో డబుల్ రేట్లు తీసుకుంటున్నారని వీఆర్వో, ఇరిగేషన్ అధికారులు అనాధికార బోటు ర్యాంపులకు అనుమతులు ఇచ్చారు ఇవి



కప్పిపుచ్చటానికి ఏజెన్సీ పేరుతో డబ్బు వసూళ్లు చేస్తున్నారు శీనరేజ్, బాట ఖర్చులతో పాటుగా అదనంగా ఏజెన్సీ ఖర్చులు, పొలిటికల్ ఖర్చులు వసూలు చేస్తున్నారు అంతే కాకుండా ఏ విధమైన అనుమతులు లేకుండా రాత్రి సమయాల్లో డ్రెడ్జింగ్ నిర్వహిస్తున్నారు డ్రెడ్జింగ్ మిషన్లు పడవలు ఈ ప్రాంతాల్లో ఏ అవసరాలకు తెస్తున్నారో క్రింది స్థాయి అధికారులు గుర్తించడం లేదుగతంలో ఇష్టాను సారంగా కాతేరులో డ్రెడ్జింగ్ నిర్వహించడం తో హైవే బ్రిడ్జి కి ప్రమాదకరంగా ఉంది అని నిపుణులు చెప్పారు. కానీ బ్రిడ్జిల వరకు వెళ్లి ఇసుకను సేకరిస్తున్నారు ప్రస్తుతం భవన నిర్మాణరంగంలో రోజువారీ కూలీల పరిస్థితి బాగాలేదు ఇసుక రేట్లు అధికంగా ఉండడంతో తగ్గిన రెట్ల కోసం బిల్డర్లు ఎదురు చూసే పరిస్థితి వలన పనులు ఉండటం లేదు,చిన్న కుటుంబాలు కడుతున్న నిర్మాణాలు మరియు నివాశాలపై ఇసుక అత్యధిక రేట్లు ప్రభావం చూపుతున్నాయి ఉచిత ఇసుక అనే గొప్ప సంకల్పానికి ఏజెన్సిల దోపిడీ మూలంగా చెడ్డపేరు వస్తుంది అని,ఒక ప్రక్క అధికారులు ఎన్నో ఆదేశాలు ఇస్తున్నప్పటికీ అవి తూతూ మంత్రంగానే వుంటున్నాయి ఈ అవకతవకలు అక్రమాలు జరుగుతూనే వున్నాయి దీనిపై చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవలసిందిగా ప్రజలకు ప్రభుత్వం నిర్ణయిం చిన రేటుకి ఇసుక సరఫరా చెయ్యాలని లేని పక్షంలో ప్రజలతో కలసి ర్యాంపు ప్రాంతాలలో ఆందోళనలు చేస్తామని రాజమండ్రి రూరల్ బిజెపి నాయకులు హెచ్చరించారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువస్తే సహించేది లేదని బీజేపీ నాయకులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు ఎన్విబిఎన్ ఆచారి,మండల ఉపాధ్యక్షులు భోగవెల్లి రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి పన్నాల వెంకటలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి కుబేరరావు, జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.




# జనసేనలోకి మంచు మనోజ్..
## క్లారిటీ ఇచ్చిన నటుడు

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** సినీ నటుడు మంచు మనోజ్ జనసేనలో చేరబోతున్నారంటూ జరుగుతున్న ప్రచారానికి తెరపడింది. సోమవారం ఆళ్లగడ్డ వచ్చిన ఆయన దీనిపై స్పష్టత ఇచ్చారు. ప్రస్తుతానికి ఏమీ మాట్లాడలేనని అన్నారు. "ఈ రోజు మా అత్తయ్యగారి జయంతి. అందుకోసమే కూతురు దేవసేన శోభను ఆళ్లగడ్డ తీసుకొచ్చాం. మా కుటుంబం, సోదరులు, స్నేహితులతో కలిసి ఇక్కడకు వచ్చా. ఊళ్లో ప్రతి ఒక్కరూ ప్రేమగా చూసుకున్నారు. రాయలసీమ నుంచి వచ్చిన అభిమానులకు థ్యాంక్స్" అని మనోజ్ అన్నారు.




# గోడ దూకి విమానాశ్రయంలోకి వచ్చేశాడు.. చివరికి..

**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో ఓ యువకుడు చేసిన పనితో విమానయాన సిబ్బంది షాక్‌కు గురయ్యారు. మద్యం మత్తులో యువకుడు రాయ్‌పూర్‌లోని స్వామి వివేకానంద విమానాశ్రయంలోకి ప్రవేశించాడు. గోడ దూకి విమానాశ్రయంలోకి ప్రవేశించిన సదరు యువకుడు ఏకంగా రన్‌వేపైకి పరుగులు పెట్టాడు. అయితే పోలీసులు గమనించి వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్నారు.

ఎందుకు చేశావని ప్రశ్నించగా విమానాన్ని దగ్గర నుంచి చూడాలని ఇలా చేసినట్లు చెప్పగా సిబ్బంది అవాక్కయ్యారు.





# రాంగోపాల్ వర్మ పై పి.డి యాక్ట్ నమోదు చెయ్యాలి

- దళితుడికి ఒక న్యాయం - అర్జీవి కి ఒక న్యాయమా !
- పాత్రికేయులు సమావేశంలో మేడా శ్రీనివాస్ డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాంగోపాల్ వర్మ ను రాష్ట్ర భహిష్కరణకు ఆదేశించండి– పి డి యాక్ట్ అమలు చేయండి అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ నుండి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ డి జి పి ద్వారకాతిరుమల రావు, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, తూర్పుగోదావరి జిల్లా ఎస్ పి నరసింహ కిషోర్, రాజమండ్రి 3 వ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ వర్రే అప్పారావు లకు మేడా శ్రీనివాస్ లిఖితపూర్వకంగా పిర్యాదు చేసారు. గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు మనోభావాలు దెబ్బతినే విధంగా చిత్తుగా మద్యం సేవించి ఒరేయ్ ఆంధ్రోడా నీ తాట తీస్తాం అని , బాషను అవమానించి నట్టు, మోకాల మీద ఉసినట్టు, వారి బాడీల పై నడిచి నట్టు అంటు ఉద్దేశ్య పూర్వక మైన రాజకీయ కుట్రతో రెచ్చగొట్టే ధోరణిలో ఆంధ్రప్రదేశ్ – తెలంగాణా ప్రాంతాల మధ్య ఆశాంతికి అర్జివి ఆజ్యం పోస్తున్నారు . అదే విధంగా అర్జివి మాటల ద్వారా తెలంగాణా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను ఉద్దేశిస్తు ఆంద్రోడి తాట తీయటానికి వస్తున్నాం ,వస్తున్నాం అని టైగర్ కేసీఆర్ అంటు ఇరు రాష్ట్ర ప్రజల మధ్య శాంతి భద్రతల సమస్యలకు అర్జివి కుట్ర చేస్తున్నారు. ఈ విధంగా ఒక వీడియో ని సోషల్ మీడియా లో అప్ లోడ్ చేయించుకుని ఆంధ్రుల మనోభావాలను గాయ పారుస్తున్నారు. అర్జివి పశుకామ పైసాచిక ప్రవర్తనలను భహిరంగంగా వీడియోలు తీయించుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టి కుటుంబ యుక్త వయస్కులను వారి భవిష్యత్ ను కలుషితం చేస్తు, కుటుంబ కట్టుబాటులను, సాంప్రదాయాలను విచ్చిన్నం చేస్తున్నారు. అర్జివి అన్యమత పాశ్చాత్య ఉగ్రవాద శక్తులతో సంబంధాలు పెట్టుకుని సనాతన హిందూ ధర్మం పైన విషం చిమ్ముతున్నారు. ఎంతో ఖ్యాతి గల భారతీయ చరిత్రకు మకిలి పట్టించే విధంగా కొంతమంది కిరాయి యాంకర్స్ తో కలసి విదేశీ శక్తుల వద్ద బారి స్థాయిలో సొంత లాబాలు పొందుతున్నట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆర్జివి చేష్టలు రోజు రోజుకు శృతి మించిపోతున్నాయి. క్రమశిక్షణ కు, దేశ భక్తికి మారు పేరైన భారతదేశ సైన్యాన్ని సైతం అవమానిస్తు, వారి ఆత్మస్థైర్యాన్ని నీరు గార్చే విధంగా దేశ ద్రోహ మాటలతో సైనికులను అవమానిస్తున్న వీడియోలు సోషల్ మీడియా లో కుట్ర పూరితంగా అప్ లోడ్ చేస్తున్నారు. కలియుగ దైవం, శ్రీ శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని. విగ్నేశ్వరుడి ని, హిందూ దేవాలయాలను, మరి కొంతమంది దైవ మూర్తులను, దేవాలయాల మహిమలను, చరిత్ర లను తక్కువగాను, చులకనగాను మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని, ఆశేష భారతీయుల మనోభావాలను అవమానిస్తు అవహేళన చేస్తున్నారు. అర్జివి చేష్టలు కారణంగా భారతదేశంలో అసాంఘిక చర్యలుతో పాటుగా పసి పిల్లలపై అఘాయిత్యాలు, అన్యమత అసాంఘిక ఉపన్యాసాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి.అర్జివి తో కలిసి యాంకర్ స్వప్న వంటి యాంకర్స్ సామజిక భద్రతకు తూట్లు పొడుస్తున్నారు . అర్జివి కారణంగా రోజు రోజు కు మానవతా విలువలు మంటగలిచి పోతున్నాయి. కుటుంబ వ్యవస్థకు బీటలు వారుతున్నాయి. అర్జివి పై పి డి యాక్ట్ ను ప్రవేశ పెట్టాలని , అర్జివి అసాంఘిక చర్యలను , కుట్రలను ప్రోత్సహిస్తున్న స్వప్న , తదితర యాంకర్స్ పై చట్ట పరమైన కఠిన చర్యలు చేపట్టాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ సర్కార్ కు పిర్యాదు చేసినట్టు ఆర్ పి సి ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో హాజరైన విలేకరులకు తెలిపారు.. మేడా శ్రీనివాస్ అర్జివి పై చేసిన పిర్యాదు కాపీని మీడియా ప్రతినిధుల మధ్య విడుదల చేసారు. అర్జివి ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను గాయపరిచే విధంగా మాట్లాడుతున్న వీడియోను చూపించారు. మరిన్ని ఆదారాలను విచారణ సమయంలో చూపిస్తానని, అర్జివి వంటి వారిని ఉపేక్షిస్తే సామజిక భద్రతకు , కుటుంబ వ్యవస్థకు పెను ప్రమాదం అని మేడా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ పెండ్యాల కామరాజు,డి వి ఆర్ మూర్తి, కొత్తపల్లి భాస్కర రామ్,లంక దుర్గా ప్రసాద్,కాండ్రేగుల కొండలరావు,ఏ వి ఎల్ నరసింహారావు, బర్ల ప్రసాద్, సిమ్మా దుర్గారావు, దుద్దే సురేష్, ఎం డి హుస్సేన్, దుద్దే త్రినాద్, కారుమూరి యుగంధర్, కారుమూరి శిరీష , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, బసా సోనియా, వల్లి శ్రీనివాసరావు, ఆకుల మణికాంత్ ,మాసా అప్పాయమ్మ ,వల్లి వెంకటేష్, దోషి నిషాంత్ ,లంక వీర వెంకట సత్యనారాయణ మూర్తి, వాడపల్లి జ్యోతిష్, కొల్లి సత్యనారాయణ, బత్తెన శివన్నారాయణ , బర్ల సతీష్ , మేకా అయ్యప్ప, యర్రంశెట్టి సురేంద్ర, సఖిలే సన్నీ,కంతి పండు, బత్తెన సత్యనారాయణ, కొవ్వూరు శ్రీనివాస రెడ్డి, మాసా అప్పాయమ్మ, కొత్తపల్లి విశాల్, కొత్తపల్లి సూర్యాపేట కుమారి, గుడ్ల పద్మావతి, మేడిచర్ల శ్రీనివాసరావు, పురం శ్రీనివాస్, తదితరులు అధిక సంంఖ్యలో పాల్గొన్నారు.

# 8వ రోజుకు చేరిన మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమ్మె

- కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా
- జీతాలు వెంటనే పెంచాలని డిమాండ్
- టెక్నికల్ వర్కర్లకు రూ 29,200 లు, నాన్ టెక్నికల్ వర్కర్లకు రూ. 24,500 చెల్లించాలి
- ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్లకు అందించాలి
- ఎపి మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసుబాబు,



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
దీర్ఘకాలికంగా ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ చేపట్టిన సమ్మె సోమవరానికి 8వ రోజుకు చేరింది. జీతాలు పెంచాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, టెక్నికల్ నాన్ టెక్నికల్ ఉద్యోగులకు జీవితాలను పెంచాలని కోరుతూ సమ్మెకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ రాష్ట్ర వైస్ ఉపాధ్యక్షుడు సోమాదుల ఏసుబాబు మాట్లాడుతూ గత 25 సం ల నుండి ఇంజనీరింగ్ కార్మికులు రాష్ట్రంలో చాలా దుర్లభమైన జీవితాన్ని గరుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కనీసం వేతనం చెల్లించకపోవడం వల్ల బ్రతుకు భారంగా మారిందని అన్నారు. ఇంటి అద్దెలు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని తెలిపారు.పిల్లల పైచదువులకు ఫీజులు కట్టాలి.ఈ జీతంతో ఎలా బతకాలని వారు ప్రశ్నించారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా తమ జీవితాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ టెక్నికల్ వర్కర్లకు రూ 29,200 లు నాన్ టెక్నికల్ వర్కర్లకు రూ. 24,500 లు జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.15 సంవత్సరాలకు పై బడిన కార్మికులను క్రమంబద్ధీకరించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న 53 ఆదివారాలు,17దేశ, జాతీయ, రాష్ట్ర పండుగ సెలవు దినాలైన మొత్తం 72 రోజులు కలిపి సంవత్సరం లో ఉన్న 365 రోజులు నిత్యం పరిశుభ్రమైన నీటిని అందిస్తున్న తమకు రాష్ట్ర ప్రజల ఆరోగ్య జీవితాలను కాపాడుతున్న కార్మికులకు 72 రోజులు సెలవులు గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదా వేతనది నాలుగానైనా ప్రకటించాలని కోరారు. విధినిర్వహణ లో మృతి చెందిన కార్మికునికి రూ.10 లక్షలు, వారి కుటుంబం లో ఒకరిక ఉద్యోగం ఇవ్వాలని కోరారు.అంగవైకల్యం పొందిన వారికి రూ.5లక్షలు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. శరీరం సహకరించని వారికి లేదా దీర్ఘ కాలిక వ్యాధులకు గురైన వారికి ప్రభుత్వం తరపున వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యశాతన్ని నిర్ణయించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. సీనియారిటీ ప్రాదిపదికన జీతాలు చెల్లించాలన్నారు. మున్సిపల్ కార్మికులు కాబట్టి, సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని అలాగే హెచ్.ఆర్. పాలసీ అమలుచేయాలని సూచించారు. ఈనెల 18వ తేదీన సి డి ఎం ఏ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ను చర్చలకు పిలిసిందని,ఆరోజు జరిగే చర్చలు సఫలం అయితే సమ్మె విరమిస్తామని లేకుంటే సమ్మెను ఉధృతం చేసి విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.నిరసన లో నగర అధ్యక్షులు సిరికి ప్రసాద్,బి యేసు రాజు,ఎస్.ప్రసాద్, పి. బాల భవాని, కుమార్ ఎం.సాయి, గౌరవ అధ్యక్షులు కే.ముకుంద రామ్, జి. నరసింహమూర్తి,జీ. గణేష్,కె.ఎల్లారావు, వి.రవీంద్ర పాల్గొన్నారు.

## సిడాప్ సిఇఓగా బాధ్యతలు స్వీకరించిన
# పాలడుగు నారాయణ స్వామి



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన, వ్యాపార అభివృద్ధి సంస్థ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఎపి – సీడాప్) ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా పాలడుగు నారాయణ స్వామి బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ప్రాంగణంలోని నందమూరి తారక రామారావు పరిపాలనాభవనంలోని సిడాప్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. 2022 నవంబరు నుండి రాజ్ భవన్ లో గవర్నర్ ఉప కార్యదర్శిగా నారాయణ స్వామి వ్యవహరిస్తున్నారు. మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని నైపుణ్యాభివృద్ధి, శిక్షణా విభాగంలో అంతర్భాగంగా ఉన్న సిడాప్, గ్రామీణ యువతకు అవసరమైన ఉద్యోగ శిక్షణను అందించి వారి ఉపాధికి మార్గం చూపుతోంది. ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను నిర్వర్తించి గణనీయంగా యువత ఉపాధిని పొందగలిగేలా ప్రయత్నిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నైపుణ్యాభివృద్ధికి గణనీయంగా నిధులు తీసుకువచ్చే క్రమంలో తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి, 2012 బ్యాచ్ గ్రూప్ 1 అధికారిగా దశాబ్దానికి పైగా అంకిత భావంతో నారాయణ స్వామి సేవలు అందిస్తుండగా, అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా తన వృత్తిని ప్రారంభించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అనంతపురం డివిజన్‌లో 2020 మే నుండి 2021 జూన్ వరకు, మైలవరం, విజయవాడ డివిజన్లలో 2021 జూలై నుండి 2022 నవంబర్ వరకు పనిచేసారు.

అనంతపురం నంద్యాల, చిత్తూరు యూనిట్‌లలో ప్రొహిబిషన్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్, కడపలో అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డిస్టిలరీ అధికారిగా పనిచేసారు.

# సోషల్ మీడియా పోస్ట్‌లపై పోలీసుల సీరియస్
## అడ్డగోలు పోస్టులకు కేసులు తప్పవని వార్నింగ్..!
## ఎల్లో సింగం సీఈఓ సూర్య చౌదరి




**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**
ప్రస్తుత రోజుల్లో సోషల్ మీడియా హవా నడుస్తోంది. ప్రతి చిన్న విషయం దగ్గరి నుంచి వార్తల వరకు సోషల్ మీడియానే జనం ఫాలో అవుతున్నారు. ఇదే అదునుగా కొందరు ఆకతాయిలు ఇష్టానుసారం రీల్స్ చేస్తూ జనాలను ఇబ్బంది పెడుతున్నారు. రోడ్లపై పిచ్చిగా వ్యవహరించడం. డబ్బులు వెదజల్లడం, వెకిలి చేష్టలతో అందరినీ బెంబేలెత్తిస్తున్నారు. అయితే హైదరాబాద్ పాత బస్తీలో యూట్యూబర్ల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇష్టానుసారం అసత్య కథనాలు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. ఇటవల 9 మంది యూట్యూబర్లపై కేసు నమోదైంది. రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యా చాయత్నం జరిగిందంటూ తప్పుడు కథనం సోషల్ మీడియాలో ప్రసారం చేశారు. అంతేకాకుండా నిందితులు, బాధితుల పేర్లను బయటికి వెల్లడించారు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో కేసు నమోదు చేసిన రెయిన్ బజార్ పోలీసులు.. 9 మందిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. మీడియా ముసుగులో ఇష్టానుసారం ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల కాలంలో పాతబస్తీ ప్రాంతంలో నకిలీ రిపోర్టర్లు ఎక్కువైపోయారు. యూట్యూబ్ ఛానల్స్ పేరుతో సంఘ విద్రోహశక్తులు పెట్రేగే అవకాశం ఉందంటూ ఈ మధ్యకాలంలో కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా హెచ్చరించాయి. విధ్వంసం సృష్టించేందుకు కొన్ని శక్తులు సిద్ధమవుతున్నట్టు హెచ్చరికలు సైతం జారీ చేశారు. సింపుల్‌గా యూట్యూబ్ చానల్ ఓపెన్ చేసి, లైసెన్సులతో పనిలేకపోవడంతో చాలా మంది సొంతంగా యూట్యూబ్ ఛానల్స్ పెడుతున్నారు. ఏదోక న్యూస్ ఛానల్ పేరు పెట్టుకుని రిపోర్టర్లుగా చలామణి అయిపోతున్నారు. నిజమైన మీడియాతో ఎలాంటి సంబంధాలు లేకపోయినా ఇలా చేయడంతో ఇప్పుడు ప్రమాదం లేకున్నా రానురాను మరింత ప్రభావం ఉంటుందని ఐబీ హెచ్చరిస్తోంది. ఈ విషయంలో కాస్త అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రాలకు కేంద్రం హెచ్చరికలు పంపింది. ఏదో ఒక లోగో పట్టుకుని తిరుగుతున్నవారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని అంటున్నారు. అక్రెడిటేషన్ ఉన్న జర్నలిస్టుల అంశంలో కాకుండా మిగతా వారి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచిస్తున్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ అరాచకం

- దౌర్జన్యాలు, బెదిరింపులు, అధికార దుర్వినియోగం..
- అధికారం అంటే ప్రతిపక్ష పార్టీపై కక్ష తీర్చుకోవడమా ?
- ప్రజాస్వామ్య వాదులు,ప్రేమికులు ఆలోచన చేయాలి...
- ఇలాగె ఉంటె తగిన సమయంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయం...
- మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా...




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని తూర్పు గోదావరి జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ విమర్శించారు. స్థానిక ప్రకాష్ నగర్ లో జక్కంపూడి రాజా స్వగృహంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం,ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందన్నారు. గడిచిన ఆరు మాసాల్లో కూటమి ప్రభుత్వం ఏమి చేయకపోవడం వలన ప్రజల్లో వ్యతిరేకత నెలకొందని అందుకే ఏకగ్రీవం పేరుతొ విపక్ష పార్టీలను నామినేషన్లు వేయకుండా చేసారని ఆయన ఆరోపించారు.సీక్రెట్ పద్దతిలో ఎన్నికలు జరపాలని హైకోర్టు చెప్పినప్పటికీ కూటమి ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. విపక్ష పార్టీలకు చెందిన వారికి నో డ్యూస్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా చేయడానికి వి ఆర్ ఓ లను ఎమ్మార్వో ఆఫీసుల్లో ఉంచేయడం, కొన్నచోట్ల బంధించడం, వారి దగ్గరకు వెళ్లకుండా పోలీసులను ప్రయోగించి అడ్డగించడం వంటివి చేయడం ద్వారా నామినేషన్లు వేయకుండా చేసారని చెల్లుబోయిన వేణు ఆరోపించారు. జిల్లాల వారీగా ఎక్కడెక్కడ ఎలా వ్యవహరించారో ఆయన సోదాహరణంగా వివరిస్తూ, ఇదేనా కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి అని ప్రశ్నించారు. విజయనగరం జిల్లా ఎస్ కోట లో అయితే బిజెపి కి చెందిన వ్యక్తిని అడ్డంగించి, నామినేషన్ వేయకుండా చేసారని, చివరకు అధికారులు కూడా అధికార పార్టీకే కొమ్ము కాసారని ఆయన పేర్కొంటూ, ఇక వైసిపి పట్ల ఎలా వ్యవహరిస్తున్నారో వేరే చెప్పనవసరం లేదన్నారు. గతంలో వైసిపి అధికారంలో ఉండగా స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించి, వైసిపి ప్రభుత్వంపై నిందలు మోపారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన టిడిపి అరాచకం సృష్టిస్తోందని చెల్లుబోయిన వేణు విమర్శించారు. అధికారం కట్టబెట్టేది ప్రతిపక్ష పార్టీలపై కక్ష, పగ తీర్చుకోడానికా అని ఆయన నిలదీశారు.ఏమాత్రం పారదర్శకత లేకుండా కూటమి ప్రభుత్వం ఏకపక్ష ధోరణిలో వ్యవహారించడం శోచనీయమన్నారు. ప్రజాస్వామ్య వాదులు, ప్రజాస్వామ్య ప్రేమికులు, ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం గల వాళ్ళు కూటమి ప్రభుత్వ తీరుపై ఆలోచన చేసి చర్చించాలని ఆయన కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఒకటి ఎన్నికల తర్వాత మరొకటి చెప్పడం చంద్రబాబుకి మొదటినుంచీ అలవాటేనని,అయితే ఎన్నికల ముందు తాను మారానని నమ్మబలికినప్పటికీ తీరు ఏమాత్రం మార్చుకోలేదని ఎద్దేవా చేసారు. సూపర్ సిక్స్ అని చెప్పి, ఈ ఆరుమాసాల్లో ఒక్కటి కూడా అమలు చేయకపోవడంతో ప్రజల్లో కూటమి ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత నెలకొందని ఆయన అన్నారు. ముఖ్యంగా రైతులలో తీవ్ర వ్యతిరేకత ఉందని, అందుకే సాగునీటి సంఘాల ఎన్నికలను అరాచక పద్దతిలో నడిపిస్తున్నారని ఆయన విమర్శించారు.


వైసిపి ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులున్నా సరే, రైతులకు సకాలంలో 13వేల 500 చొప్పున వాయిదా పద్దతిలో వేశామని, అయితే కూటమి ప్రభుత్వం వస్తే 20వేలు చొప్పున ఇస్తామని చెప్పి, 20పైసలు కూడా వేయలేదని రాజా విమర్శించారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో అరాచకాన్ని అందరూ గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రద్దతి మార్చుకోకపోతే ప్రజలు తగిన రీతిలో సమయం వచ్చినపుడు బుద్ధిచెబుతారని రాజా అన్నారు.

## గుంటూరు సభకు బయల్దేరిన
# ఆంధ్ర మాల మహానాడు నాయకులు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
గుంటూరు నగరం నల్లపాడు రోడ్డు, హౌసింగ్ బోర్డ్ కాలనీ, సీతారామ టౌన్షిప్ ఎదురుగా ప్రాంగణంలో రాష్ట్ర మాల మహానాడు కమిటీ తల పెట్టిన హలోమాల –ఛలోగుంటూరు మాలలమహాగర్జన సభకు రాజమహేంద్రవరం నుంచి ప్రత్యేక వాహనాల్లో ఆంధ్ర మాల మహానాడు నాయకులు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షలు ఉల్లం రవి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గార అప్పారావు,జిల్లా అధ్యక్షులు గారా త్రినాథ్,నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ వల్లూరి రాజేష్, సామర్లకోట ఎస్సీ నాయకులు పాకెళ్ళ శేఖర్,నగర ఎస్సీ నాయకులు ఉత్తరపల్లి రాజు, మద్దెల శ్రీచరణ్, బెల్లనా భాస్కర్,షేక్ బాబ్జి,గూటాల మూర్తి,గొర్రుపోతు అచ్చిబాబు బయల్దేరి వెళ్లారు.

ఈ సంధర్భంగా ఉల్లంరవి మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్సి, ఎస్టి వర్గీకరణ విషయంలో ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలి అని, సుప్రీంకోర్టు ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక యస్.సి, యస్.టి. రిజర్వేషన్ల వర్గీకరణ, క్రిమిలేయర్ తీర్పును రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.



# సారా గుర్వాల్‌కు మిస్ చండీగఢ్ టైటిల్

పంజాబీ చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రజాదరణ పొందిన నటీమణులలో సారా గుర్వాల్ ఒకరు. ఆమె 2012లో మిస్ చండీగఢ్ టైటిల్ గెలుచుకుంది మరియు వివిధ మ్యూజిక్ వీడియోలలో నటించింది. ఆమె 2017 చిత్రం మంజే బిస్త్రేలో తొలిసారిగా నటించింది. తరువాత, ఆమె షావానీ గిర్ధారి లాల్, యార్ మేరా తిత్లియాన్ వర్గ, హున్ తన్ భోగ్ హీ పైంగే మరియు ఘోడా ఢై కదమ్ వంటి ఇతర ప్రముఖ చిత్రాలలో పనిచేసింది. సారా బిగ్ బాస్ హిందీ సీజన్ 14లో కూడా పాల్గొంది. ఆమె పాపులారిటీ కారణంగా, సారాకు సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్ ఉంది. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌లో సారాను 3.2 మిలియన్లకు పైగా ప్రజలు అనుసరిస్తున్నారు. ఆమె సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటుంది మరియు తన చిత్రాలను పంచుకోవడం ద్వారా తన అభిమానులను అలరించడానికి ప్రయత్నిస్తుంది. అది పాశ్చాత్య వేషధారణ అయినా లేదా సాంప్రదాయ దుస్తులు అయినా, సారా దానిని ఏ వేషంలో అయినా చంపి తన అందాన్ని చూసి ప్రజలను మభ్య పెట్టగలదు. ఆమె పోస్ట్‌ను షేర్ చేసిన కొన్ని గంటల్లోనే లక్షల లైక్‌లను పొందింది. విభిన్నమైన దుస్తులలో సారా మరియు ఆమె అందాలను ప్రదర్శించే కొన్ని చిత్రాలు ఇక్కడ ఉన్నాయి. కెరీర్ ముందు, సారా చివరిసారిగా హర్యాన్వి మ్యూజికల్ వీడియో చండీగఢ్‌లో కనిపించింది.

# బాహుబలి లెక్కను కూడా దాటేసిన పుష్ప 2

రికార్డులు ఎప్పటికి శాశ్వతంగా ఉండవు. మారుతున్న కాలంతో పాటు సినిమాల మార్కెట్ వేల్యూ కూడా పెరుగుతూ ఉంటుంది. ముఖ్యంగా ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాల హవా నడుస్తోంది. ఇండియాలో అత్యధిక బడ్జెట్‌తో సినిమాలు తెరకెక్కుతున్నవి టాలీవుడ్ లోనే కావడం విశేషం. 600ం కోట్ల బడ్జెట్ తో 'కల్కి 2898ఏడీ' మూవీ తెరకెక్కగా నెక్స్ట్ రాజమౌళి చేయబోయే మూవీ బడ్జెట్ ఏకంగా 1000 కోట్లు దాటిపోనుంది. ఈ బడ్జెట్ లకి తగ్గట్లుగానే సినిమాల కలెక్షన్స్ కూడా ఉంటున్నాయి. ఒకప్పుడు 100 కోట్లు కలెక్షన్స్ అందుకోవడానికి తంటాలు పడే తెలుగు సినిమాలు ఇప్పుడు 1000 కోట్ల కలెక్షన్స్‌ని అవలీలగా అందుకుంటున్నాయి. 500 కోట్లు కలెక్షన్స్ అయితే లెక్కలోనే లేదు. మినిమమ్ బాగుందనే టాక్ వస్తే 400 నుంచి 500 కోట్ల కలెక్షన్స్ ఈజీగా మన స్టార్ హీరోల సినిమాలకి వస్తున్నాయి. ఇక సూపర్ హిట్ టాక్ వస్తే 1000 కోట్ల పైనే కలెక్షన్స్ లెక్కలు వేసుకోవాలి. కంటెంట్ బాగుందనే టాక్ వస్తే టికెట్ ధరలు ఎంత ఉన్న సినిమాలు చూడటానికి ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తున్నారు. 'పుష్ప 2' సినిమానే దానికి ఉదాహరణ. ఈ సినిమా టికెట్ ధరలు ఎక్కువగా ఉన్న కూడా ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. మౌత్ టాక్ తోనే సినిమాకి ఆదరణ పెరిగింది. ఇది కలెక్షన్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా నార్త్ ఇండియాలో అయితే 'పుష్ప 2' సినిమాకి అద్భుతమైన స్పందన వస్తోంది. 11 రోజులు దాటిన కూడా కలెక్షన్స్ మాత్రం తగ్గడం లేదు.



కేవలం 11 రోజుల్లోనే ఈ సినిమా 561.5 కోట్ల కలెక్షన్స్‌ని అందుకొని సరికొత్త రికార్డ్ సృష్టించింది. ఇంత కాలం హిందీలో అత్యధిక కలెక్షన్స్ అందుకున్న డబ్బింగ్ సినిమాగా 'బాహుబలి 2' పేరు మీద ఉన్న రికార్డ్‌ని 'పుష్ప 2' చెరిపేసింది. 'బాహుబలి 2' మూవీ 510.99 కోట్ల కలెక్షన్స్‌ని లాంగ్ రన్‌లో అందుకుంది. దీనిని 'పుష్ప 2' కేవలం 11 రోజుల్లోనే బ్రేక్ చేసింది. ఈ సినిమా కలెక్షన్స్ లాంగ్ రన్‌లో ఇంకా పెరుగుతాయని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. హిందీలో 700ం కోట్లకి పైగా కలెక్షన్స్‌ని 'పుష్ప 2' వసూళ్లు చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే ఈ రికార్డ్‌ని నెక్స్ట్ రాజమౌళి 'ఎస్‌ఎస్ఎంబి 29' బ్రేక్ చేస్తుందని ట్రెండ్ పండితులు అంటున్నారు. ఓవరాల్‌గా హిందీలో టాప్ గ్రాసర్‌గా ఉన్న సౌత్ సినిమాల జాబితా చూసుకుంటే ఇలా ఉంది.


# కన్నప్ప మెగా కిరాత




మంచు ఫ్యామిలీ ఎంతో ప్రతిష్టాత్మకంగా కన్నప్ప మూవీని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. హిస్టారికల్ మైథాలజీ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతున్న ఆ సినిమాలో హీరో మంచు విష్ణు లీడ్ రోల్ పోషిస్తున్నారు. మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. డైలాగ్ కింగ్ మోహన్ బాబు నిర్మిస్తున్నారు. 24 ఫ్రేమ్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై రూ.100 కోట్లకు పైగా బడ్జెట్ తో కన్నప్ప చిత్రాన్ని రూపొందిస్తున్న మోహన్ బాబు.. కీలక పాత్ర పోషిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్ లో ఎందరో యాక్టర్స్ మూవీలో నటిస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ సహా పలు ఇండస్ట్రీలకు చెందిన ప్రముఖులు.. కన్నప్పలో భాగమయ్యారు. వేసవి కానుకగా వచ్చే ఏడాది ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ రీసెంట్‌గా ప్రకటించారు. అంతకుముందే ప్రమోషన్స్ కూడా స్టార్ట్ చేశారు. శివుడికి ప్రీతికరమైన రోజు అయిన సోమవారం నాడే సినిమాలో నటిస్తున్న ఆర్టిస్టుల క్యారెక్టర్‌లను రివీల్ చేస్తూ.. పోస్టర్లను విడుదల చేస్తూ సందడి చేస్తున్నారు. ఇప్పటికే మోహన్‌బాబు, మంచు విష్ణు సహా పలువురు యాక్టర్స్ ఫస్ట్ లుక్స్‌ను మేకర్స్ రివీల్ చేశారు. తాజాగా మాలీవుడ్ మెగాస్టార్ మోహన్‌లాల్ లుక్‌ను రిలీజ్ చేశారు. కిరాత అనే పవర్ఫుల్ రోల్ పోషిస్తున్నట్లు తెలిపారు. పోస్టర్‌పై పాశుపతాస్త్ర ప్రదాత– విజయుడిని గెలిచిన ఆటవిక కిరాత అంటూ రైటప్ ఇచ్చి అంచనాలు పెంచారు. అయితే మోహన్ లాల్.. భీకరమైన గిరిజనుడిగా సినిమాలో కనిపించనున్నట్లు క్లియర్‌గా ఫస్ట్ లుక్ ద్వారా తెలుస్తోంది. ఆయన రోల్‌లో దైవత్వం, గొప్పతనం ఉంటాయని మేకర్స్ చెప్పగా.. క్యూరియాసిటీ పెరుగుతోంది. ప్రస్తుతం మోహన్ లాల్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్‌గా మారగా.. సినీ ప్రేక్షకులను ఆకట్టుకుని ట్రెండ్ అవుతోంది.

క్రీడా వాయిస్

## ధోనీ ఐపీఎల్ సాలరీ కంటే
# గుకేశ్ ట్యాక్స్ ఎక్కువ !



భారత యువ గ్రాండ్ మాస్టర్, తెలుగు తేజం దొమ్మరాజు గుకేశ్ చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. 18 ఏళ్ల వయసులో వరల్డ్ చెస్ ఛాంపియన్ టైటిల్ గెలిచి.. ఈ ఘనత సాధించిన అతిపిన్న వయస్కుడిగా గుకేశ్ నిలిచాడు. సింగపూర్ వేదికగా జరిగిన వరల్డ్ చెస్ ఛాంపియన్ టోర్నీ ఫైనల్లో గుకేశ్.. డిఫెండింగ్ ఛాంపియన్ చైనా స్టార్ డింగ్ లిరెన్‌ను ఓడించిన సంగతి తెలిసిందే. 18 ఏళ్ల 08 నెలల 14 రోజుల వయసులో గుకేశ్ ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో కాస్పరోవ్ రికార్డ్‌ను అతను అధిగమించాడు. 1985లో కాస్పరోవ్ 22 ఏళ్ల 6 నెలల 27 రోజుల వయసులో వరల్డ్ చెస్ ఛాంపియన్‌గా నిలిచాడు. గత 39 ఏళ్లుగా ఈ రికార్డ్ చెక్కు చెదరకుండా ఉండగా.. గుకేశ్ బద్దలు కొట్టాడు. ఈ విజయం ద్వారా గుకేశ్‌కు భారీ క్యాష్ ప్రైజ్ దక్కింది. దాంతో అతను ఒక్కసారిగా కోటీశ్వరుడయ్యాడు. వరల్డ్ చెస్ ఛాంపియన్‌గా నిలిచినందుకు గుకేశ్‌కు రూ. 11.34 కోట్ల భారీ క్యాష్ ప్రైజ్ దక్కింది. అయితే ఇందులో నుంచి గుకేశ్.. భారత ప్రభుత్వానికి రూ. 4.67 కోట్లను పన్నురూపంలో చెల్లించనున్నాడు. ఇది టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్ 2025 ప్రైజ్ కంటే ఎక్కువ కావడం విశేషం. అనామక ప్లేయర్‌గా ధోనీని సీఎస్‌కే రూ. 4 కోట్లకే రిటైన్ చేసుకున్న విషయం తెలిసిందే. ఐదేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్న భారత ఆటగాళ్లను అనామక ప్లేయర్లుగా పరిగణించాలనే నిబంధనను మళ్లీ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దాంతో ధోనీని అనామక ప్లేయర్‌గా సీఎస్‌కే తక్కువ ధరకే కొనుగోలు చేసింది. ఈ క్రమంలోనే గుకేశ్ చెల్లించే పన్నుపై నెట్టింట జోకులు పేలుతున్నాయి. భారత్‌లో రూ. 15 లక్షల ఆధాయం దాటితే 30 శాతం పన్ను చెల్లించాలి. ఐదు కోట్లు ధాటితే 37 శాతం పన్నుతో పాటు హెల్త్, విద్య కోసం అదనపు పన్ను చెల్లించాలి.

# వేలంలో కడప బిడ్డకు జాక్‌పాట్..!




వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) మెగా వేలంలో ఆంధ్ర ప్లేయర్ శ్రీ చరణి పంట పండింది. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ శ్రీ చరణిని రూ. 55 లక్షల భారీ ధరకు కొనుగోలు చేసింది. రూ. 10 లక్షల బేసిక్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చిన శ్రీ చరణి కోసం ఫ్రాంచైజీలు ఎగబడ్డాయి. దాంతో ఆమెను ఢిల్లీ క్యాపిటల్స్ రికార్డ్ ధరకు సొంతం చేసుకుంది. బెంగళూరు వేదికగా జరిగిన డబ్ల్యూపీఎల్ మినీ వేలంలో తెలుగు రాష్ట్రాల నుంచి శ్రీ చరణికి మాత్రమే అవకాశం దక్కింది. వైఎస్సార్ కడప జిల్లాలోని వీరపునాయుని మండలం ఎర్రమల్లపల్లె గ్రామానికి చెందిన శ్రీ చరణి.. బాల్యం నుంచి ఆటల్లో చురుగ్గా ఉండేది. మేనమామ ప్రోత్సాహంతో ఆమె క్రికెట్, ఖోఖో, లాంగ్ జంప్ క్రీడలు ఆడటం ప్రారంభించింది. కానీ ఇంటర్ వరకు ఆమె క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకోలేదు. చిన్నప్పటి నుంచి అథ్లెటిక్స్‌పై ఫోకస్ పెట్టిన శ్రీ చరణి.. టెన్త్ తర్వాత క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకుంది. 2016–17 సమయంలో హైదరాబాద్‌లోని సాయ్ అకాడమీకి కూడా ఎంపికైంది. టెన్త్ క్లాస్‌లో అథ్లెటిక్స్ విభాగంలో నాలుగుసార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంది. అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయికి చేరినా.. క్రికెట్ అంటేనే ఎక్కువగా ఇష్టం ఉండటంతో అటు వైపు మళ్లింది. ఆరంభంలో ఆమె నిర్ణయాన్ని తల్లిదండ్రులు వ్యతిరేకించారు. కానీ చరణి పట్టుదల చూసి ప్రోత్సహించారు. ఇంటర్మీడియట్ నుంచి హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ అకాడమీలో శిక్షణ తీసుకుంది. జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి.. సెలెక్టర్ల దృష్టిలో పడింది. అండర్ 19 మహిళల ఛాలెంజర్స్ టోర్నీలో ఇండియా సి తరపున మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ చేసింది. లెఫ్టార్మ్ స్పిన్నర్ అయిన చరణి.. బ్యాటింగ్‌లోనూ సత్తా చాటగలదు. ఆమె ఆల్‌రౌండ్ సామర్థ్యానికి ఫిదా అయిన ఢిల్లీ క్యాపిటల్స్ వేలంలో కోట్లు కుమ్మరించింది. వేలంలో కొనుగోలు చేసిన ప్లేయర్స్: ఎన్. చరణి(రూ. 55 లక్షలు), నందిని కశ్యప్(రూ. 10 లక్షలు), సారా బ్రైస్(రూ. 10 లక్షలు), నికి ప్రసాద్(రూ.10 లక్షలు) అలిస్ క్యాప్సే, అరుంధతి రెడ్డి, జెమిమా రోడ్రిగ్స్, జెస్ జోనాస్సెన్, మారిజానే కప్, మెగ్ లానింగ్, మిన్ను మణి, రాధా యాదవ్, షఫాలీ వర్మ, శిఖా పాండే, స్నేహ దీప్తి, తానియా భాటియా, టిటాస్ సాధు, అన్నాబెల్ సదర్లాండ్.

# ప్లేఆఫ్స్ రేసు నుంచి తమిళ్ తలైవాస్ ఔట్ !

ప్రో కబడ్డీ లీగ్ సీజన్–11లో ప్లే ఆఫ్స్ రేసు నుంచి తమిళ్ తలైవాస్ దాదాపుగా నిష్క్రమించింది. జైపూర్ పింక్ పాంథర్స్ చేతిలో ఓటమిపాలై ప్లే ఆఫ్స్ అవకాశాలను దూరం చేసుకుంది. ఈ సీజన్‌లో 19 మ్యాచ్‌లు ఆడిన తలైవాస్ ఆరు విజయాలు, 12 ఓటములు, ఒక మ్యాచ్‌ను టైగా ముగించి 40 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో నిలించింది. ఈ క్రమంలో మిగిలిన మ్యాచ్‌ల్లో గెలిచినా తలైవాస్ ప్లేఆఫ్స్‌కు చేరలేదు. మరోవైపు తమిళ్ తలైవాస్‌పై 34–27తో గెలిచిన జైపూర్ పింక్ పాంథర్స్ ప్లేఆఫ్స్ అవకాశాలు మెరుగుపర్చుకుంది. ప్రస్తుతం జైపూర్ ఏడో స్థానంలో కొనసాగుతోంది. 19 మ్యాచ్‌ల్లో 10 విజయాలు, 7 ఓటములు, రెండు మ్యాచ్‌లను టైగా ముగించింది. టాప్–6లో నిలిచిన జట్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి. కాగా, ఆరంభం నుంచే తలైవాస్‌పై జైపూర్ ఆధిపత్యం చెలాయించింది. 20–13తో ఫస్టాఫ్‌లో ఆధిక్యం సాధించింది. రెండో అర్ధభాగంలో తమిళ్ తలైవాస్ పుంజుకున్నప్పటికీ లాభం లేకపోయింది. జైపూర్ పింక్ పాంథర్స్‌లో అర్జున్ దేశ్‌వాల్, నీరజ్ చెరో ఆరు పాయింట్లు సాధించారు. తమిళ్ జట్టులో హిమాన్షు, నితీశ్ చెరో ఏడు పాయింట్లు సాధించారు. పుణె వేదికగా జరిగిన మరో మ్యాచ్‌లో యు ముంబాపై యూపీ



యోధాస్ 30–27 పాయింట్లతో విజయం సాధించింది. ఈ గెలుపుతో మూడో స్థానానికి ఎగబాకిన యూపీ ప్లేఆఫ్స్ అవకాశాలు మెరుగుపర్చుకుంది. తొలి అర్ధభాగంలో ఇరు జట్లు హెూరాహెూరీగా పోటీపడ్డాయి. ముంబాపై యూపీ ఒక్క పాయింట్ ఆధిక్యంతో ఫస్టాఫ్ ముగించింది. ఉత్కంఠగా సాగిన రెండో అర్ధభాగంలో యూపీ తన ఆధిక్యాన్ని కాపాడుకుంటూ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. కాగా, ఇవాళ పుణె వేదికగా రాత్రి 8 గంటలకు దబాంగ్ ఢిల్లీతో బెంగాల్ వారియర్స్, రాత్రి 9 గంటలకు పట్నా పైరేట్స్‌తో పుణెరి పల్టాన్ తలపడనున్నాయి.

# చరిత్ర సృష్టించిన కేన్..!




న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ చరిత్ర సృష్టించాడు. ఒక వేదికగా వరుసగా ఐదు సెంచరీలు బాదిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్‌తో హామిల్టన్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ చేయడం ద్వారా కేన్ మామ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో దురదృష్టకర రీతిలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్న కేన్ మామ.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం తనకే సాధ్యమైన బ్యాటింగ్‌తో రాణించాడు. 204 బంతుల్లో 20 ఫోర్లు, సిక్స్‌తో 156 పరుగులు చేశాడు. హామిల్టన్ వేదికగా కేన్ మామకు ఇది వరుసగా ఐదో టెస్ట్ సెంచరీ కావడం విశేషం. 2019లో బంగ్లాదేశ్‌పై ద్విశతకం నమోదు చేసిన కేన్ మామ.. అదే ఏడాది ఇంగ్లండ్‌తో జరిగిన తర్వాతి మ్యాచ్‌లో 104 పరుగులు చేశాడు. 2020లో వెస్టిండీస్‌పై 251, 2024లో సౌతాఫ్రికాపై 133 నాటౌట్ పరుగులు చేశాడు. ఇక ఒకే వేదికగా అత్యధిక టెస్ట్ యావరేజ్ కలిగిన బ్యాటర్ల జాబితాలోనూ కేన్ మామ ఐదో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో డాన్ బ్రాడ్‌మన్, వీవీఎస్ లక్ష్మణ్, గర్‌ఫీల్డ్ సోబెర్స్, జహీర్ అబ్బాస్.. కేన్ విలియమ్సన్ కంటే ముందున్నారు. సెంచరీతో రాణించిన కేన్ విలియమ్సన్‌కు హామిల్టన్ క్రౌడ్ స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చింది. ఈ మ్యాచ్‌పై న్యూజిలాండ్ పట్టు బిగించింది. ఇప్పటికే 550 ప్లస్ రన్స్ ఆధిక్యాన్ని న్యూజిలాండ్ సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 347 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ టామ్ లాథమ్(63), మిచెల్ సాంట్నర్(76) హాఫ్ సెంచరీలతో రాణించగా.. కేన్ విలియమ్సన్(44) తృటిలో చేజార్చుకున్నాడు. బంతిని వికెట్లపైకి తన్నుకొని వెనుదిరిగాడు. అనంతరం ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 143 పరుగులకే కుప్పకూలింది. మ్యాట్ హెన్రీ(4/48) నాలుగు వికెట్లు తీయగా.. విల్ ఓ రూర్కీ, మిచెల్ సాంట్నర్ మూడేసి వికెట్లు పడగొట్టారు. దాంతో న్యూజిలాండ్‌కు 204 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కింది. భారీ ఇన్నింగ్స్‌తో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్ 85 ఓవర్లు పూర్తయ్యేసరికి 5 వికెట్లకు 361 పరుగులు చేసింది. ఈ మూడు టెస్ట్‌ల సిరీస్‌ను ఇంగ్లండ్ ఇప్పటికే 2–0తో కైవసం చేసుకుంది. ఆఖరి మ్యాచ్‌లో న్యూజిలాండ్ గెలిచినా.. ఆ జట్టుకు ఫలితం దక్కదు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com